# గెలుపువీరులు మీరే!

- కూటమి అఖండ విజయం శ్రేణులకే అంకితం
- ఐదేళ్లు మీరుపడిన కష్టాన్ని ఎప్పటికీ మరువను
- ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానని మాటిస్తున్నా
- కార్యకర్తలు, నేతలకు ధన్యవాదాలు, అభినందనలు
- అధికారం వచ్చిందని విర్రవీగొద్దు
- ప్రచారంలో చెప్పినట్టే తొలి ఐదు సంతకాలు చేశా..
- ఇకపై పార్టీకీ.. ఎక్కువ సమయం కేటాయిస్తా...
- నాయకుడు ఎలా ఉండకూడదో.. జగన్ ఒక కేస్ స్టడీ!
- శ్రేణులతో టెలికాన్ఫరెన్స్‌లో పార్టీ చీఫ్ చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): సార్వత్రిక ఎన్నికల్లో కూటమి సాధించిన అప్రతిహత విజయానికి మూల కారకులు నాయకులు, కార్యకర్తల కష్టం, కృషేనని తెలుగుదేశం అగ్రనేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిండు మనసుతో అభినందించారు. తెలుగుదేశం గెలుపు కోసం గత ఐదేళ్లుగా పార్టీ శ్రేణులు సలిపిన అవిరళ కృషి చారిత్రకమని కితాబిస్తూనే.. గత 20ఏళ్లలో అంచనాలకు అందని ఘన విజయాన్ని కార్యకర్తలకే అంకితం చేస్తున్నట్టు హర్షాతిరేకాల మధ్య ప్రకటించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన క్షణంనుంచే రాష్ట్ర పునర్నిర్మాణంపై దృష్టిపెట్టి అధికారిక బాధ్యతల్లో బిజీ అయిపోయిన చంద్రబాబు.. శనివారం సాయంత్రం పార్టీకి ఎక్కువ సమయాన్ని కేటాయించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు, కూటమి గెలుపు అసాధారణమైనదిగా అభివర్ణించారు. ఇది గాలివాటపు గెలుపు కాదని, ప్రజలు నమ్మకంతో ఇచ్చిన చారిత్రక తీర్పు అన్నారు. కూటమి 93 శాతం స్ట్రైక్ రేటుతో 57శాతం ఓటు షేరు సాధించడం చిన్న విషయంగా చూడకూడదన్నారు. ఎనిమిది ఉమ్మడి జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేసిందని చెప్తూనే.. ఆ విజయం వెనక నేతలు, కార్యకర్తలు నిలబడిన తీరు, ఐదేళ్ల కష్టం ఉందన్నారు. 'గాజువాక, భీమిలి, మంగళగిరిలో 90 వేలకుపైగా మెజారిటీలు వచ్చాయని, పెందుర్తి, నెల్లూరు సిటీ, తణుకు, కాకినాడ రూరల్, రాజమండ్రి సిటీ, విశాఖపట్నం ఈస్ట్, పిఠాపురం సెగ్మెంట్లలో 70 వేలకు పైబడి మెజారిటీ వచ్చింది. కార్యకర్తలు, నేతలు పోటీపడి పని చేయడంవల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి' అని వివరించారు. విశాఖ, శ్రీకాకుళం, అమలాపురం, గుంటూరు ఎంపీ స్థానాల్లో 3 లక్షలకుపైగా మెజారిటీ వచ్చిందని చెబుతూ.. గత ఐదేళ్లు మీరు పడిన కష్టాలు నాకెప్పుడూ గుర్తుంటాయి. ఎన్నికల్లో కార్యకర్తల పాత్ర మర్చిపోలేనిదని అన్నారు.

**నిద్రలేని రాత్రులు గడిపాను..**

సార్వత్రిక ఎన్నికలలో కార్యకర్తల త్యాగాలను గుర్తు చేసుకుంటూ చంద్రబాబు చలించిపోయారు. 'పసుపు జండా పట్టుకుంటే చెయ్యి విరగొట్టారు. జై తెలుగుదేశం అని నినాదమిస్తే గొంతు కోశారు. అయినా కార్యకర్తలు ప్రాణ త్యాగాలకూ సిద్ధపడి పార్టీ కోసం పని చేశారు. ఆ మహా యజ్ఞంలో కొందరు ప్రాణాలు కోల్పోయారు.. కొందరు ఆస్తులు కోల్పోయారు. ఇంకొందరు జైలు పాలయ్యారు. కార్యకర్తల కష్టాలు, వారిపై వేధింపులు, అక్రమ కేసులు, హత్యలు, అరెస్టులు చూసి నిద్రలేని రాత్రులు గడిపాను. మీ త్యాగం నా జీవితంలో మర్చిపోలేను' అని చంద్రబాబు గద్గత స్వరంతో అన్నారు. శ్రేణుల త్యాగాలను వివరిస్తూనే.. క్యాడర్‌లో కొత్త ఉత్సాహం నింపేందుకు చంద్రబాబు భవిష్యత్ కార్యాచరణను వివరించారు. 'కిందిస్థాయి నుంచి ఎవరు ఎక్కడ ఏం పని చేశారో అధ్యయనం చేస్తున్నాం. నాయకులు, కార్యకర్తలు సాధికారత సాధిస్తే పార్టీ పునాదులు కూడా బలంగా ఉంటాయి. ఎలా చేయాలి. ఏంచేయాలి అనే విషయంలో ఆలోచనలు చేస్తున్నామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**అధికారం వచ్చిందని విర్రవీగొద్దు**

పార్టీకి అధికారం వచ్చిందని కార్యకర్తలు కక్షసాధింపు చర్యలకు పాల్పడటం, విర్రవీగడం చేయవద్దని చంద్రబాబు సున్నితంగా హెచ్చరించారు. ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలను విస్మరించ కూడదని అంటూనే, ప్రజలు తప్పుపట్టేలా ఎటువంటి పనులకూ పాల్పడవద్దన్నారు. క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో అలాంటి చర్యలకు తావులేదని జాగ్రత్త చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మెజారిటీని కాపాడుకోవాలని అంటూనే, రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఇంత పొలిటికల్ వేవ్ లేదు. కూటమి విజయానికి సహకరించిన ప్రజలను మనం ఆదుకోవాలి అని సూచించారు. ఎన్నికలకు ముందు సూపర్-6, ప్రజాగళం, మేనిఫెస్టో ప్రకటించాం. ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

**టీచర్ ఉద్యోగాల భర్తీకి ఆదేశాలు**

ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం..



మెగా డీఎస్సీ ఫైలుపై సంతకంచేసి 16,347 ఉద్యోగాల భర్తీకి ఆదేశాలు ఇచ్చామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం, పెన్షన్ రూ.4 వేలకు పెంపుపై మూడో సంతకం, స్కిల్ గణనపై నాలుగో సంతకం, అన్నా క్యాంటీన్ పునరుద్ధరణపై ఐదో సంతకం చేశామని వివరించారు. యువతలో నైపుణ్యం ఏమేరకు ఉందో గణన చేసి అవసరమైన అవకాశాలు కల్పిసామని అంటూనే, నైపుణ్య గణనతో జీవన ప్రమాణాలను మార్చడానికీ అవకాశం ఉంటుందని శ్రేణులకు వివరించారు. 2014-2019 మధ్య ఎక్కడెక్కడ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామో.... వాటన్నింటినీ వంద రోజుల్లోనే పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల జీవన ప్రమాణాలు మార్చేలా పథకాలు అమలు చేస్తామన్నారు. 2047 నాటికి మన దేశం ఉన్నతస్థాయిలో ఉండాలి. అందులో తెలుగువారు నెంబర్ -1గా ఉండాలనేది నా ఆకాంక్ష. దాని కోసం కష్టపడతాను. అందుకు పార్టీ సైన్యం సహకరించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలకు గౌరవం, ప్రాధాన్యత ఉండేలా నేతలు నడుచుకోవాలని సూచిస్తూనే.. కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు త్వరలో భర్తీ చేస్తామన్నారు.

**ఇకపై తరచూ కేంద్ర కార్యాలయానికి..**

ఇకపై తరుచూ పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్తానని, పార్టీ పటిష్టతకు గతంకంటే ఎక్కువ సమయమే కేటాయిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే, జిల్లాలకు వెళ్లినప్పుడూ జిల్లా పార్టీ కార్యాలయాలను సందర్శిస్తానన్నారు. నేతలు సైతం జిల్లాల్లో పార్టీ కార్యాలయానికి వెళ్లాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యకర్తలకు సాధ్యమైనంత వరకు అందుబాటులో ఉంటానని అంటూనే, ప్రభుత్వాన్ని సమర్ధవంతంగా నడపడంతోపాటు పార్టీని బలోపేతం చేస్తానని చంద్రబాబు ప్రకటించారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి ఇబ్బందులు పరిష్కరిస్తేనే వారిలో మనోబలం పెరుగుతుందని అన్నారు. 'గతంలోనే కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి సాయం అందించాం. ఇక ముందూ ఆదుకుంటాం. ఇప్పటికే ప్రజాపాలనకు శ్రీకారం చుట్టాం. పాజిటివ్ గవర్నెన్స్‌ను తీసుకొస్తున్నాం. పవన్ కళ్యాణ్ కూడా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు ప్రయత్నం చేశారు. అందరం కలిసి పని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని బీజేపీ సైతం ముందుకొచ్చింది. మూడు పార్టీల కార్యకర్తలు అద్భుతమైన సమన్వయంతో పనిచేశారని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు.

**జగన్.. ఒక కేస్ స్టడీ**

నాయకుడు ఎలా ఉండకూడదో... ఎలాంటి వ్యక్తి రాజకీయాలకు పనికిరాడో జగన్ ఒక కేస్ స్టడీ. రాజకీయాలు ఎలా ఉండాలో మనం ఒక నమూనాగా ఉంటూ, ఆదర్శవంతమైన పాలనకు మనం కేస్ స్టడీ అవుదామని చంద్రబాబు ఆకాంక్షించారు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే కృషి చేయాలన్నారు. ప్రజలతో మమేకమైతే ఇదే ఫలితాలు 2029లోనూ వస్తాయని అంటూ, అహంకారానికి దూరంగా, బాధ్యతగా, చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. ప్రభుత్వం చేసే పని, అందించే ఫలాలపై ప్రజల్లో చర్చ విస్తృతంగా జరగాలని, పార్టీలోని ప్రతి కమిటీ ఉత్సాహంగా పని చేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇస్తూనే, ఘన విజయానికి కారణమైన ఏ ఒక్క కార్యకర్తనూ మర్చిపోనని, ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. టెలీకాన్ఫరెన్స్‌లో ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ద్వితీయశ్రేణి నాయకులు, బూత్‌స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుంగనూరులో అడుగు పెట్టలేని పెద్దిరెడ్డి



పుంగనూరు: అధికారం అండతో పుంగనూరులో ఓ అరాచక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఇప్పుడు బొమ్మ తిరగబడింది. ఆయన సొంత నియోజకవర్గం వెళ్లడానికి భయపడి పర్యటన రద్దు చేసుకున్నారు. వెళ్తే గతంలో అంగళ్లులో చంద్రబాబుపై తాను రాళ్లేయించినట్లు ఇప్పుడు టీడీపీ వాళ్లు తనపై రాళ్లేస్తారన్న భయంతో ఆగిపోయారు. పెద్దిరెడ్డికి ఇంత భయం కలిగించేలా పుంగనూరులో పరిస్థితులు మారిపోయాయి. ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారిగా శనివారం పుంగనూరు రావాలని పెద్దిరెడ్డి అనుకున్నారు. ఈ విషయం తెలిసి కూటమి నేతలు పుంగనూరులో అడుగు పెట్టే అర్హత పెద్దిరెడ్డికి లేదంటూ ర్యాలీ నిర్వహించారు. పుంగనూరులో అతి కష్టం మీద ఆరు వేల ఓట్ల తేడాతో పెద్దిరెడ్డి విజయం సాధించారు. అయినా వైసీపీ ప్రభుత్వం పోవడంతో ఆయన బాధితులంతా ఏకమయ్యారు. పెద్దిరెడ్డి పుంగనూరు వస్తే అడ్డుకుంటామంటూ హెచ్చరించారు. పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం నుంచి ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ సర్కిల్‌లో రోడ్డుపైనే బైఠాయించారు. పెద్దిరెడ్డి డౌన్ డౌన్, మాజీ మంత్రి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారటంతో పెద్దిరెడ్డి పుంగనూరు పర్యటన రద్దు చేసుకోవాల్సి వచ్చింది. పెద్దిరెడ్డి గతంలో ఓ వంద మంది రౌడీషీటర్లను పోషిస్తూ వారితో కలిసి అరాచకాలు చేయించారు. ఎవరు ఎదురు మాట్లాడితే వారిపై దాడులు చేశారు. చివరికి చంద్రబాబునూ వదల్లేదు. ఈ పాపాలన్నీ పండే పరిస్థితి రావడంతో ఆయన పుంగనూరులో అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. టీడీపీ అధికారం లోకి రావడంతో పోలీసు అధికారులెవరూ పెద్దిరెడ్డికి అనుకూలంగా పని చేసే పరిస్థితి లేదు. దాడులు చేసినా అడ్డుకునేవారు కూడా లేరు. మరో వైపు పెద్దిరెడ్డి అరాచక అనుచరులు పరారీలో ఉన్నారు.

## స్పందన పేరు మార్పు

### ఇక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

అమరావతి: స్పందన పేరిట గత ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థలో పూర్తిస్థాయి మార్పులు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. 'స్పందన' పేరును తొలగించి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థగా కొనసాగించాలని ఉత్తర్వులను జారీ చేసింది. ఇక నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ సిస్టమ్ పేరుతో ఫిర్యాదుల స్వీకరణ చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చింది. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది. ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. కలెక్టరేట్లలో ప్రతి సోమవారం కలెక్టర్లు, అధికారులు ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ తక్షణమే అమలుకు సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో సందడే సందడి

- ముఖ్యమంత్రిగా మొదటిసారి ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు
- ఘనంగా స్వాగతం పలికిన నేతలు, పార్టీ శ్రేణులు
- రెండున్నర గంటల పాటు పలువురితో ఆత్మీయంగా సమావేశమైన చంద్రబాబు





అమరావతి, చైతన్యరథం: ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీయార్ భవన్‌కు శనివారం సాయంత్రం 4 గంటలకు నారా చంద్రబాబు నాయుడు వచ్చారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. చంద్రబాబు పార్టీ కార్యాలయానికి వస్తున్నాడని తెలిసి మంగళగిరి, విజయవాద, గుంటూరు నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. వారంతా చంద్రబాబు రాగానే థాంక్యూ సిఎం, జై బాబు.. జైజై బాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ తర్వాత చంద్రబాబు పార్టీ కార్యాలయంలోకి అడుగుపెట్టగానే ముందుగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ ఆయన మెడలో టీడీపీ కండువ వేసి స్వాగతం పలికారు. ఆ తర్వాత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఆ తర్వాత అక్కడే వేచియున్న దివ్యాంగులను చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. తమకు ఇచ్చే పెన్షన్‌ను మూడు నుండి ఆరు వేలు చేసినందుకు వారందరూ చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత పార్టీ కార్యకర్తలు ఒక్కొక్కరుగా వచ్చి చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు చెప్పారు. పెద్దలు, మహిళలు, యువకులు, వృద్ధులు, పిల్లలు ఇలా అన్ని వయస్సుల వారు వచ్చి చంద్రబాబును కలిసి ఆనందం వ్యక్తం చేశారు. అందర్నీ ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు వారిని దగ్గరకు తీసుకొని భుజంపైన చేయి వేసి అందరితో ఫోటోలు దిగారు. శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన పార్టీ కార్యకర్తలు శాలువాలతో చంద్రబాబును సత్కరించారు. పుష్పగుచ్ఛాలను అందించారు. పూలదండలు వేసి జేజేలు పలికారు. విజయవాడ నుండి వచ్చిన ఒక కార్యకర్త చంద్రబాబుకు శివుని బొమ్మను బహుమానంగా ఇచ్చారు. చంద్రబాబు ఆ బొమ్మను కళ్ల అద్దుకొని తీసుకున్నారు. మంగళగిరి నుండి వచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలు తమ ఇష్టమైన నాయకుడికి నల్ల కళ్లజోడును బహుకరించారు. ఆప్యాయంగా వారంతా కళ్లజోడు పెట్టుకోమని కోరగా చంద్రబాబు ఇష్టంగా పెట్టుకున్నారు. వెనువెంటనే కార్యకర్తలంతా ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. చాలా మంది కుటుంబాలకు కుటుంబాలు వచ్చి చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కాళ్లకు నమస్కరించి ఆశీర్వచనాలు పొందారు. మంగళగిరి నుండి వచ్చిన ముస్లిం కుర్రాళ్లు చంద్రబాబుకు టోపీని బహుకరించారు. చంద్రబాబు ఆ టోపీని ధరించి వారిని ఆనందపరిచారు. యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున వచ్చి చంద్రబాబును కలిశారు. పార్టీ కార్యకర్తలు, అభిమానాలు వచ్చి శుభాకాంక్షలు తెలపడంతోపాటు తమ సమస్యలను కూడా చంద్రబాబును విన్నవించారు. వినతిపత్రాలను అందజేశారు. సమస్యలపై పలువురు వినతిపత్రాలు తీసుకురాగా వాటిని స్వయంగా తానే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తనను కలిసేందుకు వచ్చిన పిల్లలను చంద్రబాబు మరింత అప్యాయంగా పలకరించారు. గుంటూరు నుండి వచ్చిన పి.విజయలక్ష్మీ అనే వృద్ధురాలు శాలువా కప్పడంతోపాటు వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహుకరించారు. మంగళగిరి నియోజకవర్గం పెనుమొళి గ్రామం నుండి వచ్చిన రవిరాజ్ అనే వ్యక్తి తన రెండేళ్ల కుమారుడ్ని కూడా తీసుకొని రాగా చంద్రబాబు ఆ బాబును ఎత్తుకొని ముద్దు చేశారు. పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి తన కుటుంబం మొత్తంతో వచ్చి చంద్రబాబుతో సెల్ఫీ దిగారు. చివరిగా పలువురు జర్నలిస్టులు చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత పార్టీ కార్యాలయంలో పలువురు నేతలతో పాటు కార్యాలయం సిబ్బందితో భేటీ అయ్యారు. మొత్తం రెండున్నర గంటల పాటు చంద్రబాబు పార్టీ కార్యాలయంలో గడిపారు. కాగా చంద్రబాబును కలిసేందుకు వచ్చిన అభిమానులు, కార్యర్తలను కంట్రోలు చేసేందుకు సెక్యూరిటీ సిబ్బంది పార్టీ కార్యాలయంలో బారికేడ్లు ఏర్పాటు చేయగా చంద్రబాబు అలా ఎప్పుడూ చేయొద్దని వారితో చెప్పారు. తనకు, ప్రజలకు మధ్య అడ్డుగోడలు కట్టవద్దన్నారు.

# సమర్ధులైన నాయకులకు చేయూత



- కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం చేస్తా
- పార్టీని మరింత పటిష్ఠం చేస్తాం
- కేంద్ర కార్యాలయ సిబ్బందితో చంద్రబాబు
- పార్టీ కార్యాలయంలోని విభాగాల పనితీరుపై ప్రశంసలు

అమరావతి, చైతన్యరథం: పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి ఎన్నికల్లో విజయానికి తోడ్పడ్డ క్షేత్రస్థాయిలోని సమర్ధులైన నాయకులకు తగిన చేయూతనిస్తామని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. యూనిట్ స్థాయి వరకు పరిశీలన చేసి సమర్ధవంతంగా పనిచేసిన నాయకులను గుర్తించి వారికి మరింత ప్రోత్సాహాన్నిచ్చి మంచి నాయకులుగా తయారు చేస్తామని చెప్పారు. అందుకోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం లభించేలా, వారికి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడ్డవారి ఇంటికెళ్లి మరీ వారిని గుర్తించి వారికి తగిన విధంగా గౌరవిస్తామని చెప్పారు. ఎన్నికల్లో ఎంతో మంది పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రాణాలకు తెగించి పని చేశారని, ప్రతి గ్రామ, పట్టణ స్థాయిలోనూ అటువంటి నేతలను గుర్తించి వారిని మరింత సమర్ధవంతమైన నాయకులుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్త డేటా పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉంటుందని, వారి కృషిని గుర్తించి వారు పార్టీ కార్యాలయానికి వచ్చినప్పుడు తగిన గౌరవం లభించేలా చూస్తామన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలను పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇచ్చేలా ఏర్పాటు చేస్తామని, అలా వచ్చిన వినతి పత్రాలను ప్రభుత్వానికి పంపించి పరిష్కరిస్తామని, వెనువెంటనే ఆ సమచారాన్ని పార్టీ నేతలకు, కార్యకర్తలకు అందజేస్తామని చెప్పారు. పార్టీ కోసం కష్టపడ్డ నేతలు, కార్యకర్తలకు గుర్తింపునిచ్చేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. తద్వారా పార్టీని రానున్న కాలంలో మరింత పటిష్టం చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా శనివారం నాడు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన చంద్రబాబు కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయంలోని వివిధ విభాగాల పనితీరును ప్రశంసించారు. అందరూ కష్టపడి పనిచేసి పనిచేయడంతో ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయని, ఈ కృషిని ఇంకా కొనసాగించాలని అన్నారు. ఇప్పటివరకు వచ్చిన అనుభవాల నుండి పాఠాలను నేర్చుకొని పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. పార్టీని మరింత పటిష్టం చేసేందుకు, ప్రభుత్వంతో మరింత సమన్వయంతో పని చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఒక ముఖ్యమంత్రిగా కాక పార్టీ అధినేతగా సునిశితమైన తన పరిశీలనలో వచ్చిన అంశాలను కార్యాలయ సిబ్బందితో పంచుకున్నారు.

# ఐఏఐస్, ఐపీఎస్‌ల బదిలీలపై కసరత్తు

## సీఎస్, డీజీపీలతో చంద్రబాబు భేటీ

అమరావతి: పరిపాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రక్షాళన ప్రారంభించారు. శనివారం తన నివాసంలో సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఎంవో అధికారులతో ముఖ్యమంత్రి భేటీ అయి ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలపై కసరత్తు చేపట్టారు. గత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారుల జాబితాను సీఎంవో ఇప్పటికే సిద్ధం చేసింది. సమర్థులైన అధికారులకు, నిబంధనల ప్రకారం పనిచేసే వారికి కీలక పోస్టింగులు ఇవ్వనున్నట్టు సమాచారం. వైసీపీతో అంటకాగిన వారిని ప్రభుత్వం దూరంగా పెట్టనున్నట్లు తెలిసింది. ప్రవీణ్ ప్రకాశ్, శశిభూషణ్, అజయ్ జైన్, శ్రీలక్ష్మి, గోపాలకృష్ణ ద్వివేది, మురళీధర్ రెడ్డి వంటి వారిని జీఏడీకి రిపోర్ట్ చేసేలా ఆదేశాలిస్తారని చర్చ జరుగుతోంది. సీనియర్ ఐపీఎస్ అధికారులు రాజేంద్రనాథ్ రెడ్డి, పీఎస్సార్ ఆంజనేయులు, కొల్లి రఘురామిరెడ్డి, ఎన్. సంజయ్, సునీల్ కుమార్ వంటి వారిపై బదిలీ వేటు పడే అవకాశం ఉంది. చంద్రబాబు చేసిన 5 సంతకాల అమలుపై నిర్దిష్ట ప్రణాళికతో, వేగంగా పని చేయాలని ఉన్నతాధికారులకు సీఎంవో నుంచి ఆదేశాలు వెళ్లాయి. నిర్ణయం వెలువడిన తరువాత జాప్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. టీటీడీ ప్రక్షాళనతో పని మొదలు పెట్టిన చంద్రబాబు..ధర్మారెడ్డిని తప్పించి ఈవోగా సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావుకు పోస్టింగ్ ఇచ్చారు. అన్ని విభాగాల్లో మార్పులు, చేర్పులకు సీఎం కసరత్తు చేపట్టినట్లు తెలుస్తోంది.

## మంగళగిరి ప్రజలకోసం..

# లోకేష్ 'ప్రజాదర్బార్'



- తొలిఅడుగులోనే యువనేత సంచలన నిర్ణయం
- ఉండవల్లి నివాసంలో ప్రజలను కలుసుకున్న లోకేష్





మంగళగిరి(చైతన్యరథం): గత అయిదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నా సేవా కార్యక్రమాలతో మంగళగిరి ప్రజల మనసు గెలిచిన యువనేత నారా లోకేష్.. ఇటీవల ఎన్నికల్లో రికార్డుస్థాయి మెజారిటీతో ఘనవిజయం సాధించాక శాసనసభ్యుడిగా సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఎన్నికల ప్రచారంలో మంగళగిరి ప్రజలకోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పిన లోకేష్.. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు "ప్రజాదర్బార్" ను నిర్వహించారు. శనివారం ఉదయం 8గంటల నుంచి ఉండవల్లిలోని తన నివాసంలో యువనేత లోకేష్ స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకున్నారు. నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తెచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి వీలుగా ప్రత్యేక యంత్రాంగాన్ని సైతం ఏర్పాటు చేశారు. 2019 ఎన్నికల సమయంలో లోకేష్ ప్రజలకు అందుబాటులో ఉండరని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేశారు. వాస్తవానికి గతంలో అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పత్తా లేకుండా పోగా, యువనేత లోకేష్ నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ ప్రజలకు చేదోడువాదోడుగా నిలిచారు. సొంతనిధులతో 29 సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి మంగళగిరి ప్రజల మనసు గెలిచారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో విజయదుందుభి మోగించిన లోకేష్.. ప్రజలకు మరింత చేరువగా వెళ్లేందుకు ప్రజాదర్బార్ నిర్వహించాలని నిర్ణయించారు. స్థానికేతర కార్యక్రమాలకు వెళ్లినపుడు మినహా ఉండవల్లిలో ఉన్నపుడు ప్రతిరోజూ ఉదయం లోకేష్ స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్ణయించారు. ప్రజానేతగా లోకేష్ వేసిన ఈ తొలిఅడుగు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు మార్గదర్శకం కానుంది. తొలిరోజు జరిగిన కార్యక్రమంలో మంగళగిరి ప్రజలు పలు సమస్యలు నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.















చైతన్యరథం

# విధ్వంసమైన ప్రజావేదిక.. జగన్ పాలనకు ప్రతీక!



- ఆ శిథిలాలను తొలగించేది లేదు
- పరదాలు, బారికేడ్ల ఆంక్షలిక ఉండవు
- నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా
- అందుకు, ప్రణాళిక రూపొందిస్తున్నాం
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఐదేళ్ల జగన్‌రెడ్డి సాగించిన విధ్వంస పాలనకు ప్రతీక ప్రజావేదిక అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజావేదిక శిథిలాలను తొలగించేది లేదని ఆయన స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, తనను కలిసిన మీడియాతో కొద్దిసేపు చిట్‌చాట్ జరిపిన సందర్భంలో పలు అంశాలపై ప్రభుత్వ ఆలోచనలను వెల్లడించారు. తమ ప్రభుత్వంలో సీఎం... సామాన్య ప్రజలను కలిసేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ప్రజల్లోకి వెళ్లిన సమయంలో పరదాలు, బారికేడ్లు, ఆంక్షలు ఉండకూడదనేది తమ విధానమన్నారు. సెక్యూరిటీ నిబంధనలు పాటిస్తూనే సాధ్యమైనంతగా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ప్రజల నుంచి తానే నేరుగా వినతులు తీసుకునేందుకు ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు తమ సమస్యలు ప్రభుత్వ పెద్దలతో చెప్పుకునే అవకాశం కల్పిస్తామని చంద్రబాబు అన్నారు. దీనికోసం ఏ పద్ధతి అనుసరించాలి.. ఎలా అమలు చేయాలి అనే విషయాన్ని చర్చిస్తున్నామని చెప్పారు. సచివాలయంలోనే వినతులు స్వీకరణ కార్యక్రమం పెట్టవచ్చా... లేక ప్రజా వినతులు స్వీకరణకు మరేదైనా వేదిక ఏర్పాటు చేయాల్సి ఉంటుందా? అనేది ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. వినతులు స్వీకరించే ప్రాంతంలో కనీస సౌకర్యాలు ఉంటేనే అక్కడికి సమస్యలపై వచ్చే వారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని చంద్రబాబు అన్నారు. నాడు ఉన్న ప్రజావేదిక ఉండి ఉంటే వినతులు స్వీకరణకు అనువుగా ఉండేది. కానీ గత ప్రభుత్వం ప్రజా వేదికను కూల్చి వేసిందన్నారు. ప్రజావేదిక ప్రాంతాన్ని ఏం చేస్తారు? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.... వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విధ్వంస పాలనకు ప్రతీకగా దాన్ని అలాగే ఉంచుతామని, శిథిలాలను తొలగించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సాగించిన విధ్వంసాన్ని, నష్టాన్ని కూలిన ప్రజా వేదిక ఎప్పటికీ చాటి చెప్తుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో విధ్వంస పాలన మొదలైంది ప్రజావేదిక కూల్చివేత ద్వారానే కాబట్టి... దాన్ని ఒక చిహ్నంగా ఉంచుతామని చెప్పారు. ఇకపోతే రానున్న రోజుల్లో రాష్ట్ర సచివాలయంలో, రాజధాని ప్రాంతంలో కార్యక్రమాలు బాగా పెరుగుతాయని, సచివాలయానికి రాకపోకలు కోసం రోడ్లు, రవాణా, ఇతరత్రా సౌకర్యాలు పెంచుతామన్నారు. పోలవరం పర్యటన ద్వారా తన క్షేత్రస్థాయి పర్యటనలు ప్రారంభమవుతాయని తనను కలిసిన మీడియా ప్రతినిధులకు ముఖ్యమంత్రి తెలిపారు.

## గన్నవరం నుంచి మరిన్ని విమాన సర్వీసులు

- ఎంపీలు బాలశౌరి, కేశినేని వెల్లడి
- ముంబై విమాన సర్వీసు ప్రారంభం

విజయవాడ: రాబోయే రోజుల్లో గన్నవరం నుంచి మరిన్ని నూతన విమాన సర్వీసులు నడిపేందుకు కృషి చేస్తామని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. శనివారం విజయవాడ - ముంబయి విమాన సర్వీసు ప్రారంభోత్సవానికి వీరు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ గన్నవరం నుంచి ముంబయికి విమాన సర్వీసు ప్రారంభించామన్నారు. ఈ విమానం ముంబయిలో మధ్యాహ్నం 3.57 గంటలకు బయలుదేరి సాయంత్రం 5.50 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. రాత్రి 7.10 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి 9.00 గంటలకు ముంబయిలో చేరుకుంటుంది. ఈ ప్రాంత ప్రజలకు ఈ సేవలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. రాబోయే రోజుల్లో విజయవాడ నుంచి అనేక ప్రాంతాలకు మరిన్ని విమాన సర్వీసులను విస్తరిస్తాం. గన్నవరం నుంచి కోల్‌కతాకు విశాఖ మీదుగా విమాన సర్వీసు నడిపే ప్రతిపాదనను పరిశీలిస్తున్నాం. వారానికి రెండు రోజులు వారణాసి వెళ్లేందుకు కొత్త విమాన సర్వీసు కోసం ప్రయత్నిస్తున్నాం. విజయవాడ నుంచి సింగపూర్ వెళ్లే విమాన సర్వీసును మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తాం. థాయ్‌ల్యాండ్, శ్రీలంక సర్వీసులు తీసుకొచ్చేందుకు.. ఢిల్లీ నుంచి మరో రెండు సర్వీసులు అదనంగా వేసేలా మా వంతు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాం. కాంట్రాక్టర్ వల్ల కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం ఆలస్యమైంది. దాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని బాలశౌరి వివరించారు.

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ బాలశౌరి చొరవతో ముంబయికి సర్వీసులను నడిపేందుకు ఎయిరిండియా ముందుకొచ్చిందన్నారు. ఏఐ599 సర్వీసులో 180 సీటింగ్ కెపాసిటీ ఉంటుంది. వ్యవసాయ, మత్స్య ఉత్పత్తులను కూడా ఈ సర్వీసు ద్వారా ముంబయికి.. అక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవకాశం ఏర్పడుతుందని చెప్పారు.

# ప్రజాతీర్పును ఒప్పుకోలేకపోతున్న జగన్ రెడ్డి

- ఓటమిపై అనుమానాలు ఉన్నాయంటూ సిగ్గులేని మాటలు
- ప్రతిపక్షమే లేకుండా చేయాలనుకున్న జగన్‌కు జనం గుణపాఠం చెప్పారు
- ఐదేళ్లు నేరెత్తకుండా ఇప్పుడు ప్రత్యేకహోదాపై నీచరాజకీయాలు
- జగన్‌రెడ్డిపై ధ్వజమెత్తిన టీడీపీ నేత ఇక్బాల్

అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకుడిపై కేసులు పెట్టి, ప్రతిపక్షాన్ని లేకుండా చేయాలని కుట్ర పన్నితే జనం ఆయనకు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఇక్బాల్ మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్ వదలని జగన్ రెడ్డి ఇంకా అధికార భ్రాంతిలో ఉన్నాడని, ప్రజలకు ఎన్నో చేసినా ఓడి పోయామని, ఓటమిపై అనుమానాలు ఉన్నాయని, కానీ ఆధారాలు లేవంటూ జగన్ రెడ్డి బేలగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. బటన్‌లు నొక్కి నంత మాత్రాన ప్రజలకు నూటికి నూరు శాతం మేలు చేసినట్లు కాదన్నారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా పాదయాత్ర చేస్తాననడం, అధికారంలో ఉన్న ఐదేళ్లు నోరుమెదపకుండా, ఇప్పుడు ప్రత్యేకహోదాపై మాట్లాడటం జగన్ రెడ్డి నీచరాజకీయానికి నిదర్శనం అన్నారు.

### అప్పుడు సమర్థన..ఇప్పుడు అనుమానాలు

కూటమి అధికారంలోకి రాబోతుంది. రాష్ట్రంలో 150 సీట్లకుపైనే వస్తాయి.. జూన్ 4 తరువాత ఉద్యోగులపై ఎటువంటి ఒత్తిడి ఉండదని నేను ఎన్నికలకు ముందే స్పష్టం చేశా. సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రం ప్రజాతీర్పు వైసీపీకే అనుకూలంగా ఉంటుందంటూ చెప్పుకుని, ఫలితాలు వచ్చాక నోరెళ్లబెట్టాడు. ప్రజా తీర్పును ఆమోదించడానికి జగన్ రెడ్డికి మనసు ఒప్పుకోవడంలేదు. ఏం జరిగిందో తెలియదు, అనుమానాలు ఉన్నాయని, ఆధారాలు లేవంటూ బుకాయింపు మాటలు మాట్లాడుతున్నాడు. 2019లో ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయని టీడీపీ అన్నప్పుడు.. ఓటు ఎవరికి వేసేది స్పష్టంగా కనబడుతుంది కదా.. అందులో అనుమానం ఏముందని జగన్ రెడ్డి ఆనాడు సమర్థించుకున్నాడు. మరి ఇప్పుడెందుకు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాడని ఇక్బాల్ ప్రశ్నించారు. ఎన్ని శాంపిల్స్ తీసినా, ఐప్యాక్, ఆరా మస్తాన్ లాంటి వారితో సర్వేలు చేస్తే ప్రజానాడి జగన్ రెడ్డికి ఎలా తెలుస్తుంది. మళ్లీ సిగ్గులేకుండా ఈవీఎంల మీదా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆరా మస్తాన్ లాగే బీజేపీకి 300 దాటుతాయని చాలా సర్వేలు చెప్పాయి. కాని బీజేపీకి 240 కే పరిమితమయింది. మ్యాజిక్ ఫిగర్ 272కు చేరుకోలేదు. అంతేగాక రామ మందిరం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో కూడా బీజేపీ ఓడిపోయింది.. సీతాపూర్ లో కూడా బీజేపీ ఓడిపోయింది. ఈవీఎంల మీద ప్రజలకు ఎటువంటి అనుమానం లేదు. వైసీపీ నేతలు మాత్రమే అనుమానిస్తున్నారు.

### నీతిమాలిన రాజకీయాలు

కేకే సర్వే వైసీపీకి 14 సీట్లు కంటే ఎక్కువ రావని స్పష్టం చేసింది. అలాగే వచ్చాయి. జగన్ రెడ్డి ప్యాలెస్ వదిలి బయటకు రాలేదని.. జిల్లాలో ఉండకపోవడం, జిల్లా టూర్‌లు చేయకపోవడం, ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడం వైసీపీకి ఘోర ఓటమికి కారణమని స్పష్టమైన విశ్లేషణతో కేకే సర్వేలో అనాడే చెప్పారు. చంద్రబాబు చేసిన హామీల మేరకు అధికారం చేపట్టిన వెంటనే వాటిని అమలుచేసే ఫైళ్లపై సంతకాలు చేస్తే... వైసీపీ నేతలు శిశుపాలుడి పాలనంటూ అపహాస్యం చేయడం సిగ్గుచేటు. శిశుపాలుడు ఎవరో ప్రజలు తేల్చారు. అందుకే వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారు. ఎందుకు ఓడిపోయారో ఆత్మ విమర్శ చేసుకోకుండా, నేను అది చేశాను.. ఇది చేశాను.. బటన్ నొక్కాను అయినా ఓడియానంటూ కళ్లకు పొరలు కమ్మి మాట్లాడుతున్నారు. ఐదేళ్ల పాలనలో 22 ఎంపీలను ఉంచుకొని ప్రత్యేక హోదాపై నోరు మెదపకుండా.. ఇప్పుడు ప్రత్యేక హోదాపై మాట్లడటం వైసీపీ నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనం. ముస్లిం వ్యతిరేక చట్టాలన్నింటికీ పార్లమెంటులో బేషరతుగా మద్దతు తెలిపి ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. జగన్ రెడ్డి పాలనలో ముస్లింలు ఊళ్లు విడిచిపోయే పరిస్థితికి తీసుకు వచ్చారు. కేంద్రం నుండి మైనార్టీల సంక్షేమానికి వచ్చిన రూ.400 కోట్లను జగన్ రెడ్డి దారిమళ్లించారు. సాధికారిత పేరుతో మైనార్టీలను, బీసీలను పేద, బడుగు బలహీన వర్గాలను దగా చేశారని ఇక్బాల్ ధ్వజమెత్తారు.



### ఏనాడైనా ప్రజల గొంతు విన్నారా?

ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డి ఏనాడైనా ప్రజల గొంతు విన్నారా? జై జగన్ అననందుకు తోట చంద్రయ్య గొంతు కోసి చంపారు. ఎలక్షన్‌లు అయిన తరువాత కూడా టీడీపీ కార్యకర్తలను చంపుతున్నారు. దొంగే దొంగ దొంగ అన్నట్లుగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ వారిని ఊళ్లనుంచి తరిమేశారు. అక్రమ కేసులు పెట్టి ప్రజలను హింసించారు. అంగన్‌వాడీలు, టీచర్లను అణిచివేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్యాలెస్ వదిలి బయటకు రాకుండా ప్రజలను పట్టించుకోకుండా జగన్‌రెడ్డి గడిపేశాడు. కూటమి అధికారంలోకి రావడంతో ప్రజలు ఇప్పుడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారు. రాష్ట్రంలో ప్రజా దర్బార్ మొదలైంది, అధికారంలోకి వచ్చీరాగానే మంత్రి లోకేష్ తన నియోజకవర్గ ప్రజల సమస్యలు వింటున్నారు.. ఈ తేడా జగన్ రెడ్డి తెలుసుకోవాలని ఇక్బాల్ అన్నారు.

నాకు సత్తువ ఉంది నేను మళ్లీ పాదయాత్ర చేయగలను. కళ్లుమూసుకుంటే ఐదేళ్లు గడిచిపోతాయి అంటున్నారు. కష్టపడితే కదా.. ఐదేళ్లు ఎక్కడికి పోతాయో తెలిసేది. అధికారమే పరమావధిగా జగన్ రెడ్డి పాలన కొనసాగింది. మళ్లీ ఈరోజు పక్కవారిపై విమర్శలు చేస్తున్నారు. జగన్ రెడ్డిని రాష్ట్రంలో ఏ వర్గం నమ్మలేదు. ముస్లింలు కూడా చంద్రబాబు వైపు నడిచారు. అధికారంలో ఉన్నప్పుడు ముస్లింలకు చంద్రబాబు ఎంతో చేశారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ ఇచ్చారు. ముస్లింల రిజర్వేషన్ కాపాడారని ఇక్బాల్ అన్నారు.

### వైసీపీ మనుగడ కష్టం

మద్యం కుంభకోణంతో పాటు ఆడుదాం ఆంధ్రా లాంటి ఎన్నో స్కాంలు ఒక్కొక్కటీ బయటకు వస్తున్నాయి. ఎవరూ తప్పించుకోలేరు. జగన్ రెడ్డి వ్యవస్థలను సర్వనాశనం చేశాడు. అసమర్థపాలనతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడు. ప్రతి రంగాన్ని జగన్ రెడ్డి సర్వనాశనం చేశాడు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశాడు. ఇంకా జగన్ రెడ్డి అదే తీరులో నడుస్తున్నాడు. దీంతో వైసీపీ ఉంటుందా... పత్తా లేకుండా పోతుందా అని ఆ పార్టీ మనుగడపై వైసీపీ నేతలకే సందేహాలు వస్తున్నాయి. వైసీపీని ఏ వర్గం నమ్మడంలేదు. ఈ స్కామ్ లు, కేసుల నుండి తప్పించుకోవడం జగన్ రెడ్డికి, ఆయన వెంట ఉన్న పెత్తందారులకు చాలా కష్టం. ఇది వైసీపీ నేతలే చెబుతున్నారు. రాబోయే రోజుల్లో వైసీపీ మనుగడ కష్టమని ఇక్బాల్ స్పష్టం చేశారు.



# దివ్యాంగునికి చంద్రబాబు రూ.3 లక్షల ఆర్థిక సాయం

అమరావతి (చైతన్యరథం): కడప పట్టణం, రాజారెడ్డి వీధికి చెందిన కనపర్తి మనోజ్ కుమార్ అనే దివ్యాంగునికి సీఎం చంద్రబాబు నాయుడు రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. తాను తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నానని, వైద్యం కోసం సాయం చేయాలని మనోజ్ కుమార్ ముఖ్యమంత్రికి విన్నవించారు. శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసి మనోజ్ తన సమస్యను వివరించారు. వీల్ చైర్ కే పరిమితమైన మనోజ్‌కు సీఎం చంద్రబాబు నాయుడు రూ.3 లక్షల సాయాన్ని ప్రకటించారు.

# విద్యావ్యవస్థలో మార్పులకు మంత్రి లోకేష్ శ్రీకారం

- ఏడాదిలోగా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు
- ప్రభుత్వ కళాశాలల్లోని ఇంటర్ విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ చేయాలి
- డ్రాప్ అవుట్స్ వివరాలు, కారణాలపై నివేదిక రూపొందించండి
- ఉన్నతాధికారులతో సమీక్షలో లోకేష్ ఆదేశం

అమరావతి (చైతన్యరథం): ఏడాదిలోగా పాఠశాలల్లో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యాశాఖ అధికారులను రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... కొత్తగా చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయాంలో అర్ధంతరంగా నిలిచిపోయిన ఫేజ్-2 పనులు, ఫేజ్-3 పనులన్నీ ఏడాదిలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంపై అధికారులను ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం రుచిగా, నాణ్యతతో ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ అంబేద్కర్‌ను లోకేష్ ఆదేశించారు. పాఠశాలల్లో పారిశుధ్యం నిర్వహణకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

**మూతపడ్డ పాఠశాలలెన్ని, కారణాలేమిటి?**

అదేవిధంగా గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు మారిన విద్యార్థుల సంఖ్య, అందుకు గల కారణాలను విశ్లేషించి సమగ్ర నివేదిక ఇవ్వాలని సమగ్ర శిక్ష ఎస్పీడీని ఆదేశించారు. బడిలో చేరి మధ్యలో మానేసిన జనరల్ డ్రాప్ అవుట్స్ వివరాలు కూడా అందజేయాలని అన్నారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులకు పాఠశాల ఎంత దూరంలో అందుబాటులో ఉంది అనే వివరాలతో నివేదిక రూపొందించాలని కోరారు. గత ఐదేళ్లలో ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయి, అందుకు గల కారణాలను కూడా తెలియజేయాలన్నారు. దేశంలోనే బెస్ట్ లైబ్రరీ మోడల్ ఎక్కడ ఉందో తెలుసుకుని, సమీక్ష చేసి అందుకు సంబంధించిన వివరాలను కూడా అందజేయాలని లైబ్రరీస్ విభాగం డైరెక్టర్‌ను ఆదేశించారు. బైజూస్ కంటెంట్, ఐఎఫ్‌బి వినియోగం మీద సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీబీఎస్‌ఈ పాఠశాలల మీద సమగ్ర నివేదికతో పాటు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోయే 82వేల మంది విద్యార్థులకు సంబంధించి ఏం చర్యలు తీసుకున్నారు, అదే విధంగా ఈ ఏడాది కాలంలో విద్యార్థులకు ఏ రకమైన శిక్షణ ఇవ్వాలో సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. స్టూడెంట్ కిట్ల పంపిణీ ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగులు అందించాలని లోకేష్ ఆదేశించారు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాక్ పాక్ (బ్యాగు)ల ఇవ్వకపోవడం పట్ల లోకేష్ ఆశ్చర్యానికి గురయ్యారు. పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులు ఎలా చదువుతారని అధికారులను ప్రశ్నించారు. ఇంటర్ విద్యార్థులకు తక్షణమే పాఠ్యపుస్తకాల పంపిణీకి ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.



**పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు**

గత టీడీపీ ప్రభుత్వంలో కొనుగోలు చేసి, మూలన పడేసిన సైకిళ్ల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఇకపై ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరుగుతాయని లోకేష్ స్పష్టం చేశారు. గతంలో తమ ప్రభుత్వం అమలుచేసిన పారదర్శక విధానాలను మళ్లీ తీసుకువస్తామని చెప్పారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో కేంద్ర నిధులను వినియోగించుకునే విధంగా తగిన ప్రణాళికలు తయారుచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సౌరభ్ గౌర్, స్కూల్ ఇన్‌ఫ్రా కమిషనర్ భాస్కర్ కాటమనేని, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ అంబేద్కర్, అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నిధి మీనా, పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# విత్తనాలు, ఎరువుల కొరత రాకూడదు

- అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి
- ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): ఖరీఫ్ సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా చూడాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయశాఖ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా సరిపడా స్థాయిలో విత్తనాలు, ఎరువులు ముందుగానే సేకరించి, అందుబాటులో ఉంచాలన్నారు. శనివారం విజయవాడలోని తన నివాసంలో వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, సహకార మరియు పాడిపరిశ్రమ శాఖల ఉన్నత అధికారులుతో అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది, ఇతర ఉన్నతాధికారులు హాజరైన ఈ సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ మొదలైనందున విత్తనాలు, ఎరువులు కొరత రాకుండా చూడాలన్నారు. ఎరువులు, పురుగుమందుల్లో కల్తీలు లేకుండా నాణ్యమైన వాటినే రైతులకు అందించాలన్నారు. ఈ నెల 18 న రైతన్నలకు అందించబోయే పీఎం కిసాన్, తదితర అంశాలపై చర్చించారు. అధికారులందరూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.



# విద్యాదీవెన, వసతి దీవెన బకాయిల వివరాలు ఇవ్వండి!

- రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాకల్టీ ఖాళీలపై నివేదిక సమర్పించండి
- ఉన్నత విద్యాశాఖ అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా విద్యాదీవెన, వసతి దీవెన పథకాల కింద విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల వివరాలను సమర్పించాలని అధికారులను రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో ఉన్నత విద్య శాఖ ముఖ్య అధికారులతో శనివారం మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... తాను పాదయాత్ర నిర్వహించిన సమయంలో ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వల్ల తమ సర్టిఫికెట్లు కళాశాలల్లోనే నిలిచిపోయాయని వేలాది విద్యార్థులు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2018-19 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్ల వివరాలు, ఎప్‌సెట్‌లో ఇంటర్మీడియట్ మార్కుల వెయిటేజి ఏ మేరకు ఇవ్వాలి, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులు ఏ మేరకు ఉండాలనే విషయమై కూడా నివేదిక సమర్పించాలని లోకేష్ కోరారు. ఉన్నత విద్యాసంస్థల్లో ఖాళీలు, రిక్రూట్‌మెంట్ చేయాల్సిన ఫ్యాకల్టీ వివరాలు, రాష్ట్రవిభజనలో ఉన్నత విద్యకు సంబంధించిన పెండింగ్ అంశాలు, లెర్నింగ్ మ్యానేజ్ మెంట్ సిస్టమ్ ఫలితాలు ఎలా ఉన్నాయి అనే అంశాలపై పూర్తిస్థాయి నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో బుధవారం లోగా అధికారులు ఆయా నివేదికలు సమర్పిస్తే... తాము అధ్యయనం చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల సంఖ్య తగ్గడం పై కూడా నివేదిక ఇవ్వాలని అధికారులను లోకేష్ కోరారు. యూనివర్సిటీల ర్యాంకింగ్స్ పడిపోవడానికి గల కారణాలు అధ్యయనం చేసి, తిరిగి పూర్వవైభవం తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యల పై నివేదిక ఇవ్వాలని కోరారు. వివాదాస్పద వీసీలు, యూనివర్సిటీల్లో జరిగిన అవినీతి ఆరోపణలపై కూడా తనకి సమగ్ర వివరణ కావాలని లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఉన్నతవిద్య ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు, కమిషనర్ పోలా భాస్కర్, ఆర్‌జెయుకెటి రిజిస్ట్రార్ ఎస్ఎస్వీ గోపాలరాజు, ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌ఛార్జి ఛైర్మన్ కె.రామ్మోహన్ రావు, ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ కార్యదర్శి సూర్యచంద్రరావు, ఏపీ ఆర్చివ్స్ డైరక్టర్ వి.రంగరాజ్, తెలుగు, సంస్కృత అకాడమీ ప్రాజెక్టు డైరక్టర్ పి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నూతన ఐటీ పాలసీ

- అధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్ వెల్లడి

అమరావతి(చైతన్యరథం): త్వరలోనే నూతన ఐటీ పాలసీ తీసువస్తామని హెఆర్‌డీ, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), ఎలక్ట్రానిక్స్ శాఖ ముఖ్య అధికారులతో శనివారం ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కొత్తగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలను రప్పించడానికి ఎటువంటి ప్రోత్సాహకాలు ఇవ్వాలి, ఇప్పటికే ఉన్న ఐటీ కంపెనీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలు తదితర వివరాలను ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరగా వివరాలు సమర్పిస్తే ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన పాలసీ తీసుకువస్తామని లోకేష్ చెప్పారు. విశాఖ ను ఐటీ హబ్‌గా, తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చడానికి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో పేరుగాంచిన అన్ని పెద్ద కంపెనీలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరక్టర్ ఎం.రమణారెడ్డి, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఇఓ టీ అనిల్ కుమార్, ఆర్టీజీఎస్ డైరక్టర్ చెరుకువాడ శ్రీరామ్, కే బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారిగా శనివారం టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ కేంద్ర కార్యాలయానికి రావటంతో భారీస్థాయిలో కోలాహలం నెలకొంది. పెద్దసంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు అధినేతకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యకర్తలందరినీ పలకరించిన చంద్రబాబు వారితో ఫొటోలు దిగారు. వారి నుంచి తానే స్వయంగా వినతి పత్రాలు స్వీకరించారు. ఎంత పనిఒత్తిడిలో ఉన్నా తరచూ పార్టీ కార్యాలయానికి వస్తానని, కార్యకర్తలు సమస్యలను తనతో చెప్పుకోవచ్చన్నారు. కార్యకర్తలను అదుపు చేసేందుకు పోలీసులు బ్యారికేడ్లు కట్టగా తీసేయాలని మందలించారు. కార్యకర్తలు తనను నేరుగా కలుసుకోవచ్చని, అడ్డుగోడలు ఉండరాదన్నారు.


















చైతన్యరథం

## పారని పాచికలతో

# జగన్‌లో తీవ్ర నిస్పృహ

- ఇటీవలి ఎన్నికల్లో ప్రజల తీర్పును అవమానించిన మాజీ ముఖ్యమంత్రి
- ఓటమి కారణాలు తెలుసుకోకుండా కూటమి విజయాన్ని శకుని పాచికలుగా వర్ణించిన జగన్ రెడ్డి
- గత ఐదేళ్లుగా పలు తప్పులు చేసిన అధికారులకు వత్తాసు పలుకుతున్న వైసీపీ

అమరావతి (చైతన్యరథం): ప్రజాస్వామ్యంపట్ల ఏమాత్రం గౌరవాన్ని చూపని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవలి ఎన్నికల్లో భారీ పరాజ యాన్ని మూటగట్టుకుని తన అప్రజాస్వామిక ధోరణిని కొనసాగిస్తున్నారు. తన భారీ ఓటమిపై ఆత్మవిమర్శ చేసుకోవాలనే కనీస ఇంగితజ్ఞానం లేకుండా తన అపజయానికి పవిత్రమైన ప్రజాస్వామ్యాన్ని, ప్రజలను అవమానించే విధంగా మాట్లాడుతున్నారు. శుక్రవారం వైసీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడు తూ... భారీ అపజయంతో తనలో గూడుకట్టుకున్న తీవ్ర నిస్పృహను వెల్లడించుకునే రీతిలో అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి అవ్వాతాతలకు, అక్కచెల్లెళ్లకు ఎంతో మేలు చేసిన తమ పార్టీని వారెందుకు ఆదరించలేదో అర్థం కావటం లేదన్న రీతిలో మాట్లాడుతున్న జగన్‌రెడ్డి శుక్రవారం ఇంకా దిగజారి మాట్లాడారు.

### ఎన్నికలు జూదమట!

తన ఓటమికి కారణాలు వెతికే ప్రయత్నంలో భార తంలో ప్రముఖ పాత్రధారి అయిన శకుని ప్రస్తావన తెచ్చారు జగన్‌రెడ్డి. ఇటీవలి ఎన్నికల ఫలితాలు శకుని పాచికల్లా ఉన్నాయని వ్యాఖ్యానించి ఎన్నికల్లో తీర్పు నిచ్చిన ప్రజలను తీవ్రంగా అవమానించారు. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి దుష్ట పాలనతో విసిగివేసారిన అన్ని వర్గాల ప్రజలు ఒకేరీతిలో జగన్‌రెడ్డిని పూర్తిస్థాయిలో ప్రజాస్వామ్యబద్ధంగా తిరస్కరిస్తే, ఆ తీర్పును మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి హేళన చేశారు. తన వ్యాఖ్యలతో దేశంలో 77 ఏళ్లుగా సాగుతున్న ఎన్నికల ను జూదంతో పోల్చారు. మరి.. అదే రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో జగన్‌రెడ్డికి భారీ విజయాన్ని కట్టబెట్టారు కదా! అది కూడా జూదమేనా? శకుని పాచికలతోటే వైసీపీ 151 శాసనసభ స్థానాలను గెలుచుకుందా?

తాను గెలిస్తే అది ప్రజాస్వామ్య ప్రక్రియ అని.. ఓడితే అది జూదమని ఒక మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మాట్లాడటం ఆయన అవగాహనారా హిత్యా న్ని, ప్రజాస్వామ్య వ్యతిరేకతను, పెత్తందారీ మనస్త త్వాన్ని, రాజకీయ దిగజారుడుతనాన్ని వెల్లడించిందని పరిశీలకుల అభిప్రాయం. ఇదే వైఖరి కొనసాగితే జగన్‌రెడ్డికి, ఆయన పార్టీకి పుట్టగతు లుండవని...



ఇకనైనా ఆత్మపరిశీలన చేసుకుని ప్రజాస్వామ్య పద్ధతిలో నడుచుకోవాలని వారు జగన్‌రెడ్డికి హితవు పలుకుతున్నారు.

### పారని జగన్‌రెడ్డి పాచికలు

గత ఎన్నికల్లో జగన్‌రెడ్డి మాటలు, అధికారంలోకి వచ్చాక ఆయన చేతలు మాజీ ముఖ్యమంత్రి అంతరం గాన్ని స్పష్టంగా వెల్లడించాయి. పలు కేసులనుంచి రక్షణ నిమిత్తం అధికారం కోసం ఆరాటపడిన జగన్ రెడ్డి ఎన్నికలను ఒక జూదపు క్రీడగానే చూశారు. ఆ దిశగా భారతంలోని దుష్ట శకునిలాగా కొన్ని పాచి కలను ప్రయోగించారు. న్యాయం, ధర్మంపట్ల ఏమాత్రం గౌరవంలేని దుర్యోధనుడిలా గత ఐదేళ్లుగా జగన్‌రెడ్డి నడుచుకున్నారు. ప్రజలపట్ల ఏమాత్రం గౌర వంలేని జగన్‌రెడ్డి తాను చెప్పిందే శాసనం, చేసిందే చట్టంలాగా నియంతలా వ్యవహరించారు. ప్రజలు ముఖ్యంగా పేదల విజ్ఞతకు, ఆత్మగౌరవానికి తీవ్ర భంగం కలిగేలా మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి గత ఐదేళ్లుగా వ్యవహరించారు.

రాష్ట్రం, ప్రజలు ఏమైపోయినా ఫరవాలేదు. అధికారం మాత్రం తన చేతుల్లోనే ఉండాలన్న లక్ష్యంతో జగన్‌రెడ్డి పరిపాలించారు. రాజకీయాన్ని, పరిపాలనను క్రీడలుగా భావించి ప్రజల ఆశలు, ఆకాంక్షలపట్ల పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరించారు. ప్రజలకు క్రమం తప్ప కుండా కొన్ని తాయిలాలు విదిలిస్తే వారు తన రాజ కీయ బానిసల్లాగా వ్యవహరిస్తారనే అహంకార ధోర ణితో వ్యవహరించారు. దీంతోపాటు... రాష్ట్ర ప్రజల్లో కుల, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూశారు. ప్రజల నేటి కష్టాల్లో అండగా ఉంటూ వారు, వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పటిష్టమైన పునాదులు వేయాలన్న కనీస అవగాహన లేకుండా పాలించి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారు. పర్యవసానంగా అన్నివర్గాల ప్రజలు తీవ్ర వేదనకు గురై భారీగా నష్టపోయి తమకు మంచి రోజులు కావాలనుకుని ఇటీవలి ఎన్నికల్లో జగన్‌రెడ్డిని నిర్ద్వంద్వంగా, భారీస్థాయిలో తిరస్కరించారు.

మహాభారతంలో దుష్ట శకుని కౌరవపక్షం వహించాడు. ధర్మరాజును మాయాజూదంలో ఓడించడానికి దుష్ట పాచికలను వినియోగించాడు. ఆ విధంగా మాయాజూదంలో గెలిచినా అంతిమంగా పాండవులకే కురుక్షేత్ర సంగ్రామంలో విజయం చేకూరింది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికల కురుక్షేత్రంలో గెలిచింది చంద్రబాబు.. ఓడింది జగన్‌రెడ్డి. ఈమాత్రం అవగాహన కూడా లేకుండా ఎన్నికల తీర్పును శకుని పాచికలతో పోల్చి తన అవివేకాన్ని జగన్‌రెడ్డి మరోసారి వెల్లడించుకున్నారు.

వెనకా ముందుగా బటన్ నొక్కితే చాలు ప్రజలు తనకు రాజకీయ విధేయులై తన జూదపు క్రీడలో పావులుగా పనిచేస్తారన్న జగన్‌రెడ్డి పాచిక పారకపోవడంతో ప్రజాస్వామ్య ఎన్నికలను జూదంతో పోల్చే నీచ స్థితికి దిగజారిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పట్ల తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.

### దారితప్పిన అధికారులను కొనసాగించాలా?

గత అయిదేళ్లుగా పాలన, శాంతిభద్రతల వ్యవస్థలను పూర్తిగా భ్రష్టుపట్టించి ఉన్నతాధికారులను కూడా నయానా, భయానా తన ఇష్టానుసారం నడుచుకునేలా వ్యవహరించిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేడు నీతి సూత్రాలు వల్లిస్తున్నారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఉన్నతాధికారుల్లా కాకుండా జగన్‌రెడ్డి వీరభక్త విధేయులుగా వ్యవహరించిన వారి జాబితాను చంద్రబాబు ప్రభుత్వం తయారుచేస్తుంటే దాన్ని ఆక్షేపిస్తూ వైసీపీ నేతలు విద్దూరంగా మాట్లాడుతున్నారు. అధికారులను భయభ్రాంతులకు గురిచేసి వారు తమ ఆదేశాలకు లోబడి నడుచుకునేటట్లు చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం ఎత్తుగడ వేసిందని వైసీపీ నేతలు ఆరోపిస్తూ తమ ఐదేళ్ల గతాన్ని మరచి మాట్లాడుతున్నారు.

అధికారులు నియమ, నిబంధనల మేరకు నడుచుకుంటూ తమ పరిశీలనకు వచ్చిన అంశాలపై ఆ మేరకు నిర్ద్వందంగా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలే కానీ, మంత్రి చెప్పాడనో, ముఖ్యమంత్రి ఆదేశించాడనో తప్పులు చేయరాదు. గత ఐదేళ్ల జగన్ పాలన సమస్తం అటువంటి నేరాలమయమేనని ప్రజలు ఇప్పటికే తెలుసుకున్నారు. అలాంటివారిని కొత్త ప్రభుత్వం కీలక పదవుల్లో ఎలా నియమిస్తుంది? ఏ ప్రభుత్వమైనా తెలిసి తెలిసి తప్పుడు అధికారులకు పెద్దపీట వేస్తుందా? ఈమాత్రం ఇంగితజ్ఞానం లేకుండా చంద్రబాబు ప్రభుత్వాన్ని వైసీపీ నేతలు విమర్శించడం తప్పు చేసిన అధికారులకు కాపుకాయడమేనని... అటువంటి ప్రయత్నాలు విరమించుకోవాలని సర్వత్రా అభిప్రాయం వెల్లడవుతోంది.

## చిత్తశుద్ధిలో చంద్రబాబుకు సాటి లేరు

- సీఎంను కొనియాడిన మాజీఎంపీ కొనకళ్ల నారాయణరావు



మచిలీపట్నం (చైతన్యరథం): చిత్తశుద్ధిలో చంద్రబాబుకు సాటి ఎవ్వరూ లేరని, ఇచ్చిన హామీకి కట్టుబడి తొలి ఐదు సంతకాలు చేయడం గొప్ప విషయమని మాజీఎంపీ, కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు వ్యాఖ్యానించారు. చెప్పింది చేసే చిత్తశుద్ధి... పేదల కష్టాలను పట్టించుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎవ్వరూ సాటి లేరు.. రాలేరని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వెంటనే మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేయడం హర్షణీయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై రెండో సంతకం, ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై మూడో సంతకం, సామాజిక పెన్షన్ల పెంపుపై నాలుగోవ సంతకం, స్కిల్ గణనపై ఐదో సంతకం పెట్టి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. జగన్ పాలన కుంటుపడిన అభివృద్ధి ఇకపై పరుగులు పెట్టనుందని, నూతనంగా మంత్రులుగా ప్రమాణం చేసిన వారికి నారాయణ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## చంద్రబాబు, లోకేష్‌లపై తప్పుడు వ్యాఖ్యలు..

### పొన్నవోలుపై చర్యలు తీసుకోవాలి : పోలీసులకు టీడీపీ నేతల ఫిర్యాదు

మంగళగిరి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసి, ఆ వీడియోలను యూట్యూబ్‌లో విడుదల చేసిన మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలంటూ మంగళగిరిలో రూరల్ పోలీస్ స్టేషన్‌లో టీడీపీ పరిశోధన, సమాచార కమిటీ సభ్యులు తోపూరి గంగాధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, తదితరులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ జగనన్నను వేటాడారని, జగన్‌ను చంపేస్తే ఏమవుతుందని చంద్రబాబు అన్నట్లుగా పొన్నవోలు తప్పుడు వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి రైతులు ఇచ్చిన 33 వేల ఎకరాలలో 35 ఇంచులు కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు కాజేయకుండా తాను, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆర్కే అడ్డుకున్నామంటూ పొన్నవోలు గప్పాలు కొంటుకున్నాడు. అమరావతి భూముల విషయంలో తనకు, ఆర్‌కేకు రూ.150 కోట్లు ఆఫర్ ఇచ్చారని పొన్నవోలు చెప్పాడు. తనకు రూ.150 కోట్లు ఎవరిస్తానన్నారో, అందుకు ఆధారాలేంటో పొన్నవోలు బయటపెట్టాలి. గత ప్రభుత్వంలో పొన్నవోలు అదనపు అడ్వకేట్ జనరల్‌గా ఉండి వైసీపీ కార్యకర్తలా జగన్ రెడ్డికి కొమ్ముకాశాడని గంగాధర్ విమర్శించారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి నేరపూరితమైన




అభ్యంతరకరమైన, సత్యదూరమైన, ఆధార రహితమైన మాటలతో, వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు, అల్లర్లను సృష్టించేందుకు ప్రయత్నించిన పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఫిర్యాదు సమర్పించినవారిలో పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని వందనాదేవి, అడ్వకేట్ అలా చంద్రశేఖర్ ఉన్నారు.

# అదీ.. చేతకానితనమే!

## జగన్ తింగరి మాటలకు జనం వెటకారం

- సోషల్ మీడియాలో జగన్‌ను ఆడుకుంటున్న వైనం
- జగన్ పాలనా వైఫల్యాలపై జనం సెటైర్లు..



అమరావతి (చైతన్య రథం): తాను తప్పు చేసి.. తప్పును పక్కనోళ్లపైకి నెట్టేసి.. తీరిగ్గా చేతులు నలుపుకునే రకం జగన్. ఆ దౌర్భాగ్య గుణమే ఆయన్ని సీఎం పదవినుంచి దింపేసింది. ఆ చెత్త గుణమే -అతన్ని ఒంటరిని చేసి తాడేపల్లి గుడిసెలో చేతులు నలుపుకునేలా చేస్తోంది. తన అవినీతి, అసమర్ధ పాలనతో ప్రజల్లో వ్యతిరేకత పేరుకుందన్న విషయాన్ని పసిగట్టిన జగన్ -ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను మార్చారు. అభ్యర్థులను మార్చి ప్రజలను ఏమార్చాలని చూసినా -జగన్ తప్పిదాలకు జనం గట్టి సమాధానమే ఇవ్వడం చూశాం. ఎన్నికల్లో వైకాపా ఓటమికి కారణం జగనేనని తెలిసినా.. ఆ తప్పును జనంమీదకు నెట్టేసే ప్రయత్నం చేయడమే విడ్డూరం. 2.7లఏల కోట్ల రూపాయలు అక్క చెల్లెమ్మలకు, అవ్వతాతలకు పంచేసినా.. ఆ ప్రేమలు ఏమయ్యాయో? ఆ అప్యాయతలు ఏమయ్యాయో తెలీదంటూ బేలమాటలు పదేపదే చెప్తుండటం జగన్ ప్రవర్తనకు అద్దంపడుతుంది. 'ఎంతో చేసినా.. ఎందుకు ఓడిపోయామో' అర్థంకావడం లేదు' అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలకు జవాబు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

గత ఎన్నికలకు ముందు జగన్ ఏం చెప్పాడు? గద్దెనెక్కిన తరువాత ఏం చేశాడు? మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్ ఏం చెప్పాడు అన్నది విశ్లేషించుకుంటే -సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న జవాబుల లోతు అర్థం కాకపోదు. 'ఒక్క ఛాన్సు ఇవ్వండి..', 'మాట తప్పను, మడమ తిప్పను' అంటూ అదేపనిగా చెప్పుకొని 2019లో గద్దెనెక్కిన జగన్.. పీఠమెక్కాక ప్లేటు ఫిరాయించాడు. ఛాన్స్ ఇమ్మంటూ ఏ జనంమధ్యే తిరిగాడో.. ఛాన్స్‌రాగానే జనాన్ని దూరంపెట్టాడు. ఏపీ అభివృద్ధిని పాతాళానికి తీసుకెళ్లాడు. అన్నపూర్ణ ఆంధ్రను కరవు సీమ చేశాడు. ఉద్యోగులను కష్టాల కొలిమి పాల్జేశాడు. నిరుద్యోగుల బతుకులను నిర్లక్ష్యం చేశాడు. అడగ్గానే ఛాన్స్ ఇచ్చిన జనం.. దగా చేస్తే సహిస్తారా? రాష్ట్రాన్ని పట్టించుకోక.. ప్రజల సమస్యలు తీర్చక.. ఆకాశమే హద్దుగా విధ్వంస పాలనకు తెగబడిన అక్రమార్కుడికి బుద్ధి చెబుతూ, దారుణ పరాజయాన్ని రిటన్ గిఫ్ట్ ఇచ్చారు.

అక్క చెల్లెమ్మలు, అవ్వతాతల సంక్షేమానికి ఎంత డబ్బిచ్చాను, ఎందుకు ఓడామో అర్థం కావడం లేదంటూ జగన్ తింగరి మాటలకు 35 పాయింట్లతో కూడిన సమాధానం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అమరావతిలో ఆడవాళ్లని, ఉద్యమం కోసం చనిపోయిన వృద్ధుల కుటుంబాలని అడుగు ఎందుకు ఓడిపోయావో. వైకాపా మూకలు కిరాతకంగా చంపిన తోట చంద్రయ్య కుటుంబాన్ని అడుగు ఎందుకు ఓడిపోయావో. అక్కని ఎందుకు ఏడిపించారని అడిగినందుకు పెట్రోల్ పోసి తగల పెట్టిన అమర్నాథ్ గౌడ్ కుటుంబాన్ని అడుగు ఎందుకు ఓడిపోయావో. మాస్క్ పెట్టుకోలేదని లాకప్ డెత్ అయిన కిరణ్ ఫ్యామిలీని అడుగు; బీళ్లుగా మారిన పొలాలను అడుగు; పూర్తికాని పోలవరాన్ని, ఆగిపోయిన సాగు, తాగునీటి ప్రాజెక్టులను అడుగు ఎందుకు ఓడిపోయావో? నెల జీతం వస్తుందో రాదోనని ఎదురు చూసిన ఉద్యోగస్తులను; కల్తీ మద్యం తాగి కుటుంబ పెద్దని కోల్పోయిన కుటుంబాలని; ఉద్యోగాలు లేక వేదనపడ్డ నిరుద్యోగ యువతని; రామతీర్థంలో శ్రీరామునికి జరిగిన అపచారాన్ని, అంతర్వేదిలో కాలిపోయిన రథాన్ని; కనకదుర్గమ్మ గుడిలో పోయిన నగలను అడుగు ఎందుకు ఓడిపోయావో?

### గతుకుల రోడ్లపై రక్తచారికలను అడుగు..

గతుకుల రోడ్డులో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలని అడుగు; నువ్వుహింసిస్తే చనిపోయిన నర్సీపట్నం డాక్టర్ సుధాకర్ ఫ్యామిలీని; మద్యం రేట్లుమీద ప్రశ్నించి చనిపోయిన ఓంప్రకాష్‌ని; మీ మూకల కారణంగా బలైపోయిన అబ్దుల్ సలాంను, మిస్బని, పాములు మునయ్యనీ అడుగు ఎందుకు ఓడిపోయావో?. ఇసుక దందా గురుంచి ప్రశ్నిస్తే శిరోముండనం చేసిన ప్రసాద్‌నీ; నువ్వు చెప్పిన మూడు రాజధానులని; అన్న కాంటీన్ మూసేస్తే ఆకలితో అలమటించిన పేదలను; వాక్ స్వాతంత్రం కోల్పోయిన ప్రజలని; ఐదేళ్లుగా భయపడుతూ బతికిన జనాలని; నువ్వు గంజాయి మత్తులో ముంచిన పిల్లల తల్లులను అడుగు ఎందుకు ఓడిపోయావో?. గొడ్డలివేటుకు నేలకూలిన నీ బాబాయిని; నువ్వు వదిలేసిన తల్లీచెల్లిని; నువ్వు కలవని నీ ఎమ్మెల్యేలు, ఎంపీలను; నువ్వు దూరం చేసుకున్న రెడ్లను; నువ్వు ద్వేషించే కమ్మవాళ్లను అడుగు ఎందుకు ఓడిపోయావో?. చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు దేశవిదేశాల్లో రోడ్ల పైకొచ్చిన జనాలని; శాసనసభలో భువనేశ్వరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వంశీని; చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ మూకలను, నువ్వు నీ సహచరులు సృష్టించిన పొలిటికల్ టెర్రరిజంని; రఘురామరాజును చిత్రహింసలు పెట్టిన నీ గూండా పోలీసులను; నువ్వు నీ మనుషులు మింగేసిన గనులను; ఇన్ని జరిగినా చూస్తూ ముషిముషిగా నవ్వుకున్న నిన్ను నువ్వే అడుగు ఎందుకు ఓడిపోయావో. ఇలా రాసుకుంటే పోతే 100 పేజీల పుస్తకం అవుతుందంటూ సోషల్ మీడియాలో జగన్‌ను ఆడేసుకుంటున్నారు.

# ఓడినా మారని జగన్ తీరు

### ప్రభుత్వ నిధులతో రహదారి, ప్రజలకు నో ఎంట్రీ



అమరావతి: ప్రజాధనంతో నిర్మించిన రహదారిని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సొంత రహదాలా వాడుకుంటున్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం వద్ద డబుల్ లేన్ రోడ్డును జగన్ రెడ్డి ప్రైవేటు రహదారిలా వాడుకోవటం వివాదాస్పదంగా మారింది. ప్రజాధనంతో నిర్మించిన ఆ మార్గంలో ఎవరినీ అనుమతించకుండా జగన్ భద్రతా సిబ్బంది ప్రైవేట్ రహదారిగా మార్చేశారు. మరో వైపు ప్రజాధనంతో కట్టిన నిర్మాణాల నుంచే ఇప్పటికీ జగన్ రాజకీయాలు చేస్తుండటం విమర్శలకు తావిస్తోంది. అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజాసంక్షేమం కన్నా సొంత అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చిన జగన్.. ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత కూడా ఏమాత్రం మారలేదు. ప్రజాధనాన్ని సొంత సొమ్ములా భావిస్తూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. జగన్ క్యాంపు కార్యాలయం వద్ద ప్రజాధనంతో నిర్మించిన డబుల్ లేన్ రహదారిని సొంత రోడ్డులా ఆక్రమించి.. ఆ వైపు ఏ ఒక్కరినీ అనుమతించకుండా నిషేధించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5కోట్ల వ్యయంతో 1.5 కి.మీ మేర రోడ్డు నిర్మాణం చేపట్టారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి రేవేంద్రపాడు వరకు డబుల్ లేన్ రోడ్డు వేయాలని నిధులు మంజూరు చేస్తే.. వాటితో కేవలం 1.5 కి.మీ మేర మాత్రమే రోడ్డు నిర్మించారు. జగన్ ఇంటి ఎదురుగా ఉన్న కరకట్ట మార్గంపై కూడా రాకపోకలు నిలిపివేయడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. రేవేంద్రపాడు వైపు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, గృహ నిర్మాణాలు ఉన్నప్పటికీ ఐదేళ్లుగా అటు వైపు ఎవరినీ అనుమతించడంలేదు.

మరోపక్క జగన్ క్యాంపు కార్యాలయంలో సైతం వైసీపీ పాలనలో ప్రజాధనం వినియోగించి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారు. ఆ భవనం ప్రైవేటు కట్టడం అయినప్పటికీ భద్రత పేరుతో ఇంటి చుట్టూ ప్రహరీపై 20 అడుగుల ఎత్తులో ఐరన్ ఫెన్సింగ్, రూ.1.13 కోట్లు ఖర్చు చేసి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. క్యాంపు కార్యాలయంలో ప్రస్తుతం వినియోగిస్తున్న ఫర్నిచర్, ఇతర సామగ్రి కూడా ప్రజాధనంతో కొనుగోలు చేసినవే. గతంలో సీఎం క్యాంపు కార్యాలయంగా ప్రకటించిన తర్వాత హైదరాబాద్ లోని హెచ్ బ్లాక్ నుంచి యూపీఎస్, కంప్యూటర్లను అక్కడికి తరలించారు. ఆయన మాజీ ముఖ్యమంత్రిగా మారిన తర్వాత క్యాంపు కార్యాలయంలో రాజకీయ భేటీలు మాత్రమే నిర్వహిస్తున్నారు. దీన్ని ప్రస్తుతం వైసీపీ కేంద్ర కార్యాలయంగా మార్చుకున్నారు. ప్రజాధనంతో కొనుగోలు చేసిన ఫర్నిచర్, ఇతర సామగ్రిని వైసీపీ కార్యాలయంలో వినియోగించుకుంటున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారులు ఆరా తీస్తున్నట్టు సమాచారం. అప్పట్లో నిధుల మంజూరుకు విడుదల చేసిన జీవోలు, ప్రజాధనంతో ఏయే సామగ్రిని కొనుగోలు చేశారనే వివరాలను తెలుసుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## లోటస్‌పాండ్ వద్ద

# అక్రమ నిర్మాణాలు తొలగింపు



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ కు చెందిన హైదరాబాద్ లోని లోటస్‌పాండ్ నివాసం ముందున్న అక్రమ నిర్మాణాలను జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేశారు. లోటస్ పాండ్ వద్ద అక్రమంగా నిర్మించిన పోలీస్ సెక్యూరిటీ షెడ్లను శనివారం జీహెచ్‌ఎంసీ తొలగించింది. రహదారికి అడ్డుగా ఉన్నాయన్న ఫిర్యాదుతో జీహెచ్‌ఎంసీ అధికారులు మూడు షెడ్లను కూల్చేశారు. అక్రమ నిర్మాణాలు తొలగించాలని లోటస్ పాండ్ సిబ్బందికి జీహెచ్‌ఎంసీ, పోలీసులు శుక్రవారమే ఆదేశాలు జారీ చేశారు. రహదారి పక్కనే అక్రమ నిర్మాణాలతో రాకపోకలకు ఇబ్బంది మారిందని ఫిర్యాదు అందడంతో ఈ మేరకు చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

చైతన్యరథం

# నా మనసుకు దగ్గరగా ఉండే శాఖలు

## - తనకు కేటాయించిన శాఖలపై డిప్యూటీ సీఎం పవన్ సంతోషం

అమరావతి: తన మనసుకు దగ్గరగా ఉండే శాఖలనే తనకు కేటాయించారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. పవన్‌కు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలు కేటాయించిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా తాను నిర్వర్తించబోయే శాఖలు తన మనసుకు, జనసేన మూల సిద్ధాంతాలకు చాలా దగ్గరగా ఉన్నాయని ఒక ప్రకటనలో పవన్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ శాఖలన్నీ ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేవి, ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు చేర్చేవిగా తాను భావిస్తున్నట్లు తెలిపారు. 2008 నుంచి ప్రత్యక్ష రాజకీయాలలో ఉన్న తాను ఉభయ తెలుగు రాష్ట్రాలలో విస్తృతంగా పర్యటించానన్నారు. 2019 ఎన్నికలకు ప్రజల సమస్యలపై అవగాహన, మౌలిక సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసమే ముందు ప్రజా పోరాట యాత్రను చేపట్టాను. చాలా లోతుగా ఆనాడు స్వయంగా పరిశీలన జరిపాను. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతీ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై బలమైన అవగాహన ఏర్పడింది. విశాఖ మన్యంలో పర్యటిస్తున్నపుడు కురిడి అనే గిరిజన గ్రామానికి వెళ్ళాను. ఆ గ్రామ ఆడపడుచులు గుక్కెడు నీళ్ళ కోసం తాము పడుతున్న అవస్థలు చెబుతూ, అక్కడి బావిలో కలుషితమైపోయిన నీటిని చూపించారు. ఆ ప్రాంతంలోనే తోటవలస గ్రామానికి వెళ్లినప్పుడు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆ ఊరివాళ్ళు వివరించారు. గోదావరి జిల్లాలకు వెళ్లినప్పుడు పలు మత్స్యకార గ్రామాలవాసులు తాగునీటి కోసం ఎన్ని ప్రయాసలుపడుతున్నామో చెప్పారు. గ్రామీణ అభివృద్ధి - దేశాభివృద్ధి అనే నినాదం నామమాత్రంగా మిగిలిపోవడాన్ని గమనించాను. గుక్కెడు మంచి నీరు కోసం మైళ్ళ దూరం వెళ్లి ప్రయాసతో బిందెడు నీరు తెచ్చుకుంటున్న ఆడపడుచుల అవస్థలు చూసాను. కాలుష్యమయమైన జల వనరులనే తాగు నీరుగా తప్పని పరిస్థితులలో వాడుకుంటున్న పల్లెవాసులను గమనించాను. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకోవడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జల్ జీవన్ మిషన్ ద్వారా పల్లెలకు రక్షిత తాగు నీరు అందించి ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తాను. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం అనేది జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటి అని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఒక పక్క పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరగాలి. యువతకు ఉద్యోగ, ఉపాధి



అవకాశాలు పుష్కలంగా అందాలి అని నేను గట్టిగా కోరుకుంటున్నాను. అయితే ఆ అభివృద్ధి పర్యావరణానికి హితంగా జరగాలి. ఆధునిక సాంకేతికత మేళవించిన సురక్షితమైన పారిశ్రామిక అభివృద్ధి ఈ సమాజానికి అవసరం. విశాఖ ఎల్.జి. పాలిమర్స్ ప్రమాదాన్ని మనం ఏనాడూ మరచిపోలేము. ప్రజల ఆరోగ్యాలను హరించి వేయకుండా పరిశ్రమలు ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకునేలా పరిశ్రమలు ముందుకు వెళ్ళడానికి చేయూతనిస్తాము. భూ తాపాన్ని తగ్గించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న ప్రయత్నాలకు బాసటగా నిలుస్తాము. గ్రీన్ ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామని పవన్ అన్నారు.

**అటవీ సంపదను కాపాడుకుందాం**

వృక్షో రక్షతి రక్షితః అనే సూక్తి నా మదిలో ఎప్పుడూ మారుమోగుతుంటుంది. ఒక్క వృక్షాన్ని రక్షించుకుంటేనే మానవ కోటికి ఎంతో మేలు కలుగుతున్నప్పుడు.. మరి లక్షలాది వృక్షాలను తన గర్భాన నిలుపుకున్న అడవి తల్లిని కంటికి రెప్పలా కాపాడుకుంటే ఎంతో మేలు కలుగుతుంది. అడవుల విధ్వంసమే కరవు కాటకాలకు హేతువు. అటువంటి అడవులను కంటికి రెప్పలా కాపాడతాం. ఎర్రచందనం, అటవీ సంపద అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతాం. అడవుల వినాశనానికి పాల్పడినా, ప్రయత్నించినా ఎంతటి వారైనా సరే కటకటాల వెనక్కు వెళ్ళవలసిందే. సామాజిక వనాలను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. తీర ప్రాంతాల్లో మడ అడవుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. శాస్త్ర, సాంకేతిక విభాగాలు మానవాళి శ్రేయస్సుకు, లోక కళ్యాణానికి అత్యంత అవశ్యమని పవన్ అన్నారు.

**ప్రజా పంపిణీ, ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి**

అదే విధంగా జనసేన పార్టీ నుంచి మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తించబోయే నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లకు ప్రజా ప్రయోజనం కలిగిన, అభివృద్ధి సంబంధిత శాఖలు అప్పగించారు. పౌరసరఫరాలు, టూరిజం, సినిమాటోగ్రఫీ శాఖలు కేటాయించడం సంతోషంగా ఉంది. నాదెండ్ల మనోహర్ నిర్వర్తించే ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం. ప్రజా పంపిణీ వ్యవస్థను అభివృద్ధి చేస్తాం. రేషన్ కార్డుదారులకు నిత్యావసరాల పంపిణీపై ప్రత్యేక దృష్టిపెడతాం. అదే విధంగా రైతుల నుంచి పంటల కొనుగోలు విధానం, వారికి సొమ్ములు చెల్లించడంలో మెరుగైన విధానాలు అవలంబిస్తాం. రాష్ట్రంలో వరి రైతులకు పంట కొనుగోలు డబ్బులు అందించడంలో గత ప్రభుత్వం అనుసరించిన నిర్లక్ష్య పోకడలు, రైతుల వేదనలు స్వయంగా చూశాను. ఆ పరిస్థితులు రానీయం.

రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి జరిగితే ఉపాధి అవకాశాలు చాలా పెరుగుతాయి. అహ్లాదకర పర్యాటకంతోపాటు, ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధిపై దృష్టి పెడతాం. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. పర్యాటక కేంద్రాలలో మెరుగైన వసతులు కల్పించడంతోపాటు రాష్ట్రానికి ఒక బ్రాండ్ కల్పించడంపై దృష్టిపెట్టాలి. అదే విధంగా సినిమా రంగానికి రాష్ట్రంలో ప్రోత్సాహకర, స్నేహపూరిత వాతావరణం తీసుకువస్తాము. చిత్రీకరణ ప్రాంతాలలో సినీ పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఈ రంగంలో రాష్ట్ర యువతకు ఉపాధి దక్కేలా చూస్తాము.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు కావడానికి ఎనలేని సహకారం అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ప్రజలతో నేరుగా సంబంధ బాంధవ్యాలు కలిగిన మంత్రిత్వ శాఖలు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పవన్ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వైసీపీ భూస్థాపితం కావడం ఖాయం

**- ప్రజల్లో లేని జగన్ ఇంట్లో ఉన్నా... జైల్లో ఉన్నా ఒక్కటే**

**- ఐదేళ్లు కళ్లు మూసుకుంటే మనదే అధికారమంటూ కలలు కంటున్నాడు**

**- వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డిపై మండిపడ్డ టీడీపీ నేత బుద్దా వెంకన్న**



విజయవాడ (చైతన్యరథం): ఐదేళ్లు కళ్లు మూసుకుంటే మళ్లీ అధికారమని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కలలు కంటున్నారని తెలుగుదేశం నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు. అధికారంలో ఉండి కూడా ఐదేళ్లు కళ్లు మూసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్?ను భరించలేకే ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని అన్నారు. జగన్ ఇప్పటికీ భ్రమల్లో బతుకుతున్నారని బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు. ఈ మేరకు శనివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... జగన్ పెద్ద సైకో అని మరోసారి నిరూపించుకున్నారని, అధికారంలోకి ఉన్నప్పుడు శాసన మండలిని రద్దు చేస్తానంటూ బీరాలు పలికిన జగన్... ఇప్పుడు అదే మండలిలో తమకు పట్టుందని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. 'రాజ్యాంగం ప్రకారం మండలిని రద్దు చేయలేకపోయారు. ఆనాడు ఎమ్మెల్సీగా నేను కూడా సభలో ఉన్నాను. అసెంబ్లీ లో పెట్టిన తీర్మానాన్ని మేము మండలిలో ఓడించాం. ఇప్పుడు అదే శాసన మండలిలో వైసీపీకి బలం ఉందని చిలక పలుకులు పలుకుతున్నాడు. నిన్న వైసీపీ ఎమ్మెల్సీల సమావేశంలో జగన్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి. ఐదేళ్లు కళ్లు మూసకుంటే మళ్లీ అధికారం అని కలలు కంటున్నాడు. అధికారంలో ఉండి కూడా ఐదేళ్లు కళ్లు మూసుకున్నాడు. జగన్‌ను భరించలేకే ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. జగన్ ఇప్పటికీ భ్రమల్లో బతుకుతున్నాడు. నాయకులు, క్యాడర్ వెళ్లిపోకుండా ఉండేందుకే జగన్ ఈ మాటలు చెబుతున్నారు. అసలు నీ అవినీతి కేసుల్లో శిక్ష పడితే నీకు పోటీ చేసే అర్హతే ఉండదు. నీవంటే ఇష్టపడే ఉండవల్లి కూడా ఇదే మాట చెబుతున్నారు. పేదలకు పెన్షన్ విషయంలో కూడా జగన్ రాజకీయం చేశాడు. చంద్రబాబు ఒక్కసారిగా పెన్షన్ నాలుగు వేలు చేశారు. మూడు నెలలు వెయ్యి చొప్పున ఏడు వేలు జులైలో ఇస్తున్నారు. నువ్వు యేదాదికి 250 పెంచుతా అని.. అది కూడా అమలు చేయలేదు. సంపద సృష్టించడం చేతకాని జగన్ రాష్ట్రాన్ని అప్పులప్రదేశ్‌గా మార్చాడు.' అని బుద్దా వెంకన్న మండిపడ్డారు. పేదలకు పెన్షన్ విషయంలో కూడా జగన్ రాజకీయం చేశారన్నారు. సంపద సృష్టించడం చేతకాని జగన్.. రాష్ట్రాన్ని అప్పులప్రదేశ్?గా మార్చారని దుయ్యబట్టారు. జగన్ జైలుకు వెళ్లడం, వైసీపీ భూస్థాపితం అవడం ఖాయమని వ్యాఖ్యానించారు. గత ఐదు సంవత్సరాలుగా వైఎస్ జగన్ తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని కోర్టుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పటికైనా అక్రమ ఆస్తులు తదితర కేసుల్లో జగన్ కోర్టుకు హాజరుకావాలని బుద్దా వెంకన్న హితవు పలికారు.

## అమాత్యునికి అభినందనలు

తాజాగా ఏర్పాటైన మంత్రి వర్గంలో స్థానం దక్కించుకున్న బీజేపీ ధర్మవరం నియోజకవర్గ శాసన సభ్యులు వై.సత్యకుమార్‌ని విజయ వాడలోని వారి అతిథి గృహంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మంతెన సత్యనారాయణ రాజు, దామచర్ల సత్యనారాయణ, గూంటూరు మురళి కన్నబాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అరాచక పాలన చేసిన జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పిన ప్రజలు

**- చంద్రబాబు తొలి ఐదు సంతకాలు చరిత్రలో నిలిచిపోతాయి**

**- హర్షం వ్యక్తం చేసిన విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి**



విశాఖపట్నం (చైతన్యరథం): అరాచక పాలన చేసిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు మొన్నటి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని, ఎంతలా అంటే కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని ఇదే దేవుడి స్క్రిప్ట్ అంటే అని విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జి వ్యాఖ్యానించారు. దేశంలోనే కనివిని ఎరుగని మెజారిటీ రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమికి ఇచ్చారని అన్నారు. రాబోయే ఐదేళ్ల ఎన్డీయే పరిపాలన ప్రజలకు ఎంతో మేలు చేయబోతుందని, ఆమేరకు ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను చంద్రబాబు తొలి ఐదు సంతకాలు ద్వారా అమలు చేసేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే చేపట్టిన తొలి ఐదు సంతకాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సామాజిక పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ గణన వంటివి ప్రాథమికంగా ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ రాష్ట్రంలో అరాచక పాలన సాగించారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చిన జగన్ ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని... ఆవిధంగానే ఎన్నికల ఫలితాలు ఉన్నాయని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి తిరుగుండదని, ఏపీ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోవడం ఖాయమని గండి బాబ్జి వ్యాఖ్యానించారు.

# జగన్ ఒక మహానటుడు



**- రాష్ట్రంలో శాంతి భద్రతలు విఘాతం కలిగించాలని చూస్తున్నాడు**
**- రాష్ట్రాభివృద్ధి జగన్ కు ఏమాత్రం ఇష్టం లేదు**
**- తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు మండిపాటు**

**తిరుపతి (చైతన్యరథం):** జగన్ ఒక మహానటుడు అని, రాష్ట్రంలో శాంతి భద్రతలు విఘాతం కలిగించాలని ప్రయత్నం చేస్తున్నాడని, రాష్ట్రాభివృద్ధి జగన్‌కు ఏమాత్రం ఇష్టంలేదని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడును... ఏకవచనంతో జగన్ మాట్లాడటం తగదని మరోసాని చంద్రబాబు గురించి నోరుపారేసు కుంటే తాడేపల్లి కొంప నుంచి తరిమికొడతామని రవినాయుడు హెచ్చరించారు. నమ్మకం, విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా చంద్రబాబు మంత్రివర్గ విస్తరణ చేశారని, అన్ని వర్గాలకు న్యాయం చేసేలా బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ మంత్రివర్గ కూర్పు జరిగిందన్నారు. మంత్రివర్గంలో యువతకు ప్రాధాన్యత కల్పించడం సంతోషంగా ఉందని, కొత్త ఆలోచన... కొత్త వరవడిని ముందుకు తీసుకువచ్చారని కొనియాడారు. ఈ మేరకు శనివారం తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవినాయుడు మాట్లాడుతూ... ఎన్నికల హామీల్లో భాగంగా మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేసి చంద్రబాబు మాట నిలుపుకున్నారని, మెగాడీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావడంతో నిరుద్యోగులకు కొండంత భరోసా లభించినట్టైందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములు దోచుకునేందుకు తీసుకొచ్చిన వివాదాస్పదమైన జీవోను సైతం రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండో సంతకం చేయడం హర్షణీయమని ప్రజల ఆస్తులకు చంద్రబాబు భరోసా కల్పించారని పేర్కొన్నారు. అవ్వా తాతలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్లు పెంచడం అభినందనీయమని, పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, సిల్క్ గణన వంటి కార్యక్రమాలు చేపట్టేలా నిర్ణయాలు తీసుకుంటూ సంతకాలు చేయడం సంతోషకర మన్నారు.

యువనేత నారా లోకేష్‌కు ఐటీ, హెచ్‌ఆర్‌డీ శాఖలు కేటాయించడం సంతోషకరమని, విద్యావ్యవస్థలో సమూల మార్పులు వచ్చే విధంగా నిర్ణయాలు తీసుకోవడం ఖాయమని రవినాయుడు వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడనున్నాయని, యువతకు వచ్చే ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేయడం ఖాయమన్నారు. జగన్మోహన్‌రెడ్డి శిశుపాలుడు వలే తప్పులుపై తప్పులు చేస్తూ అధికారమే పరమావధిగా జగన్ అనేక తప్పులు చేశారని, అరాచకం సృష్టించడమే కాకుండా తప్పుడు కేసులు పెడుతూ కార్యకర్తలను ఇబ్బందులు పాలుజేశారని రవినాయుడు మండిపడ్డారు. తాను ఎందుకు ఓడిపోయానో అనే ఆత్మవిమర్శ చేసుకోలేని జగన్... ప్రజలే తనని వంచనకు గురిచేశారనే విధంగా మాట్లాడటం దుర్మార్గమన్నారు. జగన్ లాంటి సిగ్గులేని నాయకుడిని ప్రజలు ఛీత్కరించిన తిరిగి ఏ మొఖం పెట్టుకుని జనం మధ్యలోకి వస్తారని ప్రశ్నించారు. ఈసారి జగన్ ను వైసీపీ కార్యకర్తలే తరిమికొట్టడం ఖాయమని, రాబోయే రోజుల్లో జగన్ జైలుకు పోవడం ఖాయమన్నారు.

**మంత్రి రోజా జైలుకుపోవడం ఖాయం**

మాజీమంత్రి ఆర్.కే రోజా తన పదవీని అడ్డుపెట్టుకుని వేల కోట్ల రూపాయలను దోచుకున్నారని, ఆడుదాం ఆంధ్ర పేరుతో వందల కోట్లు దోచుకున్నారని రవినాయుడు ఆరోపించారు. శ్రీవారి దర్శనాల పేరుతో సామాన్యుల నుంచి డబ్బులు వసూల్ చేసిన రోజా త్వరలోనే జైలుకు పోవడం ఖయామన్నారు. అవినీతి గురించి రోజా మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని, టీటీడీ పాలక మండలిలో కొనసాగు తున్న వైసీపీ పాలకమండలి సభ్యులు వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని రవినాయుడు డిమాండ్ చేశారు.

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కరంకణాల రజనీకాంత్ నాయుడు మాట్లాడుతూ... నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీని చంద్రబాబు ప్రకటించారని, నిరుద్యోగుల కోసం నోటిఫికేషన్లు విడుదల చేయడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో ఉన్న యువతకు న్యాయం జరిగేలా చంద్రబాబు చూస్తారని చంద్రబాబు అంటే నమ్మకం నమ్మకం అంటే చంద్రబాబు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, పత్తిపాటివేక్, తోట వాసుదేవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీరామ్ బాబి, వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు, పింఛన్ దారులకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం



**- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు**

**కళ్యాణదుర్గం (చైతన్యరథం):** నిరుద్యోగులు, పింఛన్ దారులతో అండగా తెలుగుదేశం ప్రభుత్వం అధినేత చంద్రబాబు నాయుడు ఉంటారని.. ఆయన చిత్ర పటానికి ఎమ్మెల్యే అమిలినేని పాలాభిషేకం చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదికలో డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు, నైపుణ్యాభివృద్ధి సంస్థలో శిక్షణ పొందిన అభ్యర్థులు, వికలాంగులు, పింఛన్‌దారులతో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ.. మన రాష్ట్రం కలలు కన్న రోజులు వచ్చాయని, ఇక నుంచి నిరుద్యోగులు కానీ, ఉన్నత చదువులు చదివి సరైన ఉద్యోగాలు రాకుండా ఉన్న వారు అంగవైకల్యంతో బాధపడే వారు, వృద్ధులు ఏమాత్రం బాధపడకుండా వారికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వారి కోసమే మొదటి ఐదు సంతకాలు చేయడం చాలా గొప్ప విషయమని, ఎన్నికల ముందు చెప్పిన ప్రకారం డీఎస్సీ పై మొదటి సంతకం చేయడం హర్షనీయం. దాదాపు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసేందుకు చేసిన సంతకం ఉద్యోగఅవకాశాల కోసం ఎదురు చూస్తున్న యువత కళ్ళలో ఆనందం కన్పిస్తోందన్నారు.. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎలాంటి ఉద్యోగావకాశాలు లేక నిరుత్సాహంలో ఉన్న యువత ఎన్నికల సమయంలో ముందుకు రావడం చాలా సంతోషం. 53 రోజులు జైలులో పెట్టి హింసించినా బెదరకుండ రాష్ట్రం కోసం పనిచేసి చంద్రబాబు నాయుడు ఇంతటి గొప్ప విజయాన్ని అందుకున్నారని, మంత్రులుగా ఎన్నికైన అందరికి మన ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులకు కళ్యాణదుర్గం ప్రజల తరుపున అభినందనలు. డీఎస్సీ అభ్యర్థులు స్వచ్ఛందంగా వచ్చి చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం చేయడం హర్షనీయమన్నారు.

## జాబులు ఇచ్చేది బాబే... పెట్టుబడులు తెచ్చేది బాబే

**- మెగా డీఎస్సీ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ గుంటూరులో భారీ ర్యాలీ**
**- నిరుద్యోగులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి, టీడీపీ నేతలు**




**గుంటూరు (చైతన్యరథం):** జాబులు ఇచ్చేది బాబే... పెట్టుబడులు తెచ్చేది బాబేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. ఇచ్చిన మాట ప్రకారం బాధ్యతలు స్వీకరించిన వెంటనే నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటించి తోలి అయిదు ఫైళ్లపై సంతకాలు పెట్టి విశ్వసనీయత చాటుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ డీఎస్సీ అభ్యర్థులు, తెలుగుయువత విద్యార్థులతో కలిసి గళ్ళా మాధవి అంబెడ్కర్ సర్కిల్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మెగా డీఎస్సీ మొదటి సంతకాన్ని పెట్టి వారి భవిష్యత్ కు బంగారు బాటలు వేశారని కొనియాడారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఇచ్చిన మాట కోసం టీడీపీ కూటమి రాష్ట్రంలో విజయం సాధించగానే నిరుద్యోగులకు ఇచ్చిన హామీ అమలుకు బాట వేశారని, ఇచ్చిన మాట ప్రకారం బాధ్యతలు స్వీకరించిన వెంటనే మొదటి 5 ఫైళ్లపైన ఏపీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం, పెన్షన్ల పెంపుపై మూడో సంతకం,అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సెస్ (గణన)పై ఐదోసంతకం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే ఐదు సంవత్సరాల పాటు 20 లక్షల ఉద్యోగాలు పూర్తిగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. వైసీపీ రాక్షస పాలనకు అంతం పలికిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. జాబులు ఇచ్చేది బాబే - పెట్టుబడులు తెచ్చేది బాబే అని ఏపీకి మంచిరోజులు వచ్చాయని అన్ని వర్గాలకు సమన్యాయం సుపరిపాలన ఒక్క ఎన్డీయే ప్రభుత్వం వల్లనే సాధ్యమని గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... నిరుద్యోగులకు అనాడు జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రావటానికి ప్రతిఏటా మెగా డీఎస్సీ ఇస్తానని హామీ ఇచ్చిన వెంటనే 24,000 డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని దొంగ హామీలిచ్చి చివరకు అప్పటి మంత్రి బొత్సతో కేవలం 7,500 పోస్టులు మాత్రమే ఖాళీలు ఉన్నాయని చెప్పి అవికూడా ఎన్నికల నోటిఫికేషన్ ముందు మెగా పేరుతో దగా డీఎస్సీ అంటూ ప్రకటించి అవి కూడా భర్తీ చెయ్యకుండా మోసం చేసారని జగన్ ప్రకటించిన 7,500 పోస్టులకు రెట్టింపు చేసి 16,347 డిఎస్సి పోస్టులతో నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే మెగా డీఎస్సీ ఫైల్ పైన తొలిసంతకం చేసి నిరుద్యోగుల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర, జోన్ -5 ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, అర్బన్ టీడీపీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ, కసుకుర్తి హనుమంతరావు, కార్యదర్శులు సుఖవాసి శ్రీనివాసరావు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాసరావు, అర్బన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజేష్, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జిందాల్ కార్మికులకి సంఘీభావం తెలిపిన ఎంపీ శ్రీ భరత్

**- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ**



**ఎస్ కోట (చైతన్యరథం):** జిందాల్ కార్మికులకి విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ సంఘీభావం తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 30 రోజులుగా జిందాల్ పరిశ్రమ కాంట్రాక్ట్ యూనియన్ ఉద్యోగులు చేపట్టిన ధర్నాకు శ్రీ భరత్ శనివారం సంఘీభావం తెలిపారు. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం అప్పన్నపాలెంలోని జిందాల్ స్టెయిన్ లెస్ స్టీల్ పరిశ్రమను యాజమాన్యం ఇటీవల పరిశ్రమను మూసివేయడంతో అందులో పనిచేస్తున్న 325 మంది రెగ్యులర్, కాంట్రాక్టు ఉద్యోగులు రోడ్డునపడ్డారు. పారిశ్రామిక రంగానికి కొన్నాళ్ళుగా ఏర్పడ్డ గడ్డు పరిస్థితులు ఏ విధమైన మార్పు కనిపించలేదు. దశాబ్దాల కాలంగా ఇక్కడ నెలకొల్పిన పరిశ్రమతో వందలాది మంది ఉపాధిని పొందుతున్నారు. విజయవంతంగా కొనసాగిన ఈ పరిశ్రమకు 2020-21 మధ్య తీవ్ర ఇబ్బందులతో సంక్షోభం నెలకొంది. దీంతో అప్పట్లో దాదాపు 11 నెలలపాటు కంపెనీ మూత పడింది. మళ్లీ ప్రస్తుతం పరిశ్రమ ఉత్పత్తికి గాను ముడి సరుకులు లభ్యం కాకపోవడం, రవాణా ఇబ్బందులు కారణంగా యాజమాన్యం పరిశ్రమ ఆవరణలో నోటీసులు అంటించారు. దీంతో ఒక్కసారిగా రెగ్యులర్ కాంట్రాక్ట్ కార్మికుల సుమారు 325 మంది రోడ్డున పడ్డారు. యాజమాన్యం తీసుకున్న లే ఆఫ్ నిర్ణయం ఎప్పటికి కొలిక్కి వస్తుందో అంతుచిక్కక లబోదిబోమంటూ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి ఒడిస్సాలోని యూనిట్ లో కార్మికులకు పని కల్పిస్తామన్నారు. ముడి సరుకుల ఇబ్బందులతో తప్పని పరిస్థితుల్లో యాజమాన్యం లే ఆఫ్ ప్రకటించడం జరిగిందని, కార్మికులకు న్యాయం చేస్తామని ఎంపీ శ్రీ భరత్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

సోమవారం 10, జూన్ 2024

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



నా మనసుకు దగ్గరైన శాఖలవి..! 10



3

## సందడే సందడి

సీఎంగా తొలిసారి ఎన్టీయార్ భవన్‌కు చంద్రబాబు

ఘనంగా స్వాగతం పలికిన నేతలు, పార్టీ శ్రేణులు

పలువురితో పార్టీ అధినేత ఆత్మీయ సమావేశం..

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీయార్ భవన్‌కు శనివారం సాయంత్రం 4 గంటలకు నారా చంద్రబాబు నాయుడు వచ్చారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. చంద్రబాబు పార్టీ కార్యాలయానికి వస్తున్నాడని తెలిసి మంగళగిరి, విజయవాడ, గుంటూరు నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. చంద్రబాబు రాగానే థాంక్యూ సీఎం, జై బాబు...జైజై బాబు అన్న నినాదాలతో పరిసరాలు మార్మోగాయి.

# గెలుపువీరులు మీరే!

## కూటమి అఖండ విజయం.. శ్రేణులకే అంకితం 2

- ఐదేళ్లు మీరుపడిన కష్టాన్ని ఎప్పటికీ మరువను
- ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానని మాటిస్తున్నా
- కార్యకర్తలు, నేతలకు ధన్యవాదాలు, అభినందనలు
- అధికారం వచ్చిందని ఎవ్వరూ విర్రవీగొద్దు
- ప్రచారంలో చెప్పినట్టే తొలి ఐదు సంతకాలు చేశా..
- ఇకపై పార్టీకీ.. ఎక్కువ సమయం కేటాయిస్తా...
- నాయకుడు ఎలా ఉండకూడదో.. జగన్ ఒక కేస్ స్టడీ!
- శ్రేణులతో టెలికాన్ఫరెన్స్‌లో పార్టీ చీఫ్ చంద్రబాబు

సార్వత్రిక ఎన్నికల్లో కూటమి సాధించిన అప్రతిహత విజయానికి మూల కారకులు నాయకులు, కార్యకర్తలే. తెలుగుదేశం గెలుపు కోసం గత ఐదేళ్లుగా పార్టీ శ్రేణులు సలిపిన అవిరళ కృషి చారిత్రకం. గడచిన 20 ఏళ్లలో అంచనాలకు మించి అందుకున్న ఘన విజయాన్ని కార్యకర్తలకే అంకితం చేస్తున్నా. కూటమిది గాలివాటపు గెలుపు కాదు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన చారిత్రక తీర్పు. ఎనిమిది ఉమ్మడి జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేసిందంటే, ఆ విజయం వెనక నేతలు, కార్యకర్తలు నిలబడిన తీరు, ఐదేళ్ల కష్టం ఎంతగావుందో అర్థం చేసుకోగలను. ఎన్నికల మహా క్రతువులో ప్రాణాలను ఫణంపెట్టి పార్టీ గెలుపునకు కృషి చేసిన ఏ ఒక్క కార్యకర్తనూ మర్చిపోను. ప్రతి కార్యకర్త రుణం తీసుకుంటాను. గెలిచామన్న అహంకారం మనకొద్దు. అప్రతిహత విజయాన్నిచ్చిన ప్రజల రుణం తీర్చుకోవాలంటే -అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలి. అదే మన కర్తవ్యం. అందుకు పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలి.

-సీఎం చంద్రబాబు నాయుడు



విధ్వంసమైన ప్రజావేదిక.. 5

## జగన్ పాలనకు ప్రతీక!

## ప్రజాతీర్పును ఒప్పుకోలేకపోతున్నాడు

జగన్‌రెడ్డిపై ధ్వజమెత్తిన టీడీపీ నేత ఇక్బాల్ 5

### పొలిటికల్ పెన్‌కౌంటర్



ఎన్నికలలో ఎదురుదెబ్బ తగలగానే వైకాపా పిచ్చి మాటలు మాట్లాడుతోంది. ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాల్సిన ఎన్నికలు కుట్రలతో సాగాయంటూ విషపు లెక్కలతో కేతిరెడ్డి చేస్తోన్న ప్రచారాన్ని చూసి జనం వెటకారంగా నవ్వుకుంటున్నారు.

ఓడినోడు ప్రతిఒక్కడు
అదేమాట అంటాడు..
గెలుపొందిన నేతపైన
బురదజల్లుతుంటాడు!!

చేతగాని రాజకీయం..
ఇంకానా వైకాపా!
ఫ్యానుగాళ్ల భ్రష్టత్వం
వెల్లడులే వల్లప్పా!!

ఓటమితో ఒకతీరున
విలువలెన్నో గుర్తొచ్చెను!
కేతిరెడ్డి లెక్కలలో
విషమెంతో దాగుండెను!!

ఫ్యానుపార్టీ మాడుమీద
జనందెబ్బ పడెనుగదా..
పిచ్చెక్కిన వైకాపా
గింగిరాలు తిరిగె కదా!!

-మహాదేవ



ప్రజా సమస్యల పరిష్కారానికి తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్న యువనేత లోకేష్ -శనివారం 'ప్రజాదర్బార్' నిర్వహించి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ప్రతిపక్షంలోవున్నా.. ఐదేళ్లుగా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకునివుండి మంగళగిరి మనసు గెలుచుకున్న యువనేత -సార్వత్రిక ఎన్నికలలో రికార్డు మెజార్టీతో విజయం సాధించారు. విద్య, ఐటీ శాఖలను స్వీకరించిన మంత్రి లోకేష్ -శనివారం ఉదయం 8గంటల నుంచి ఉండవల్లిలోని తన నివాసంలో నియోజకవర్గ ప్రజలను కలుసుకుని సమస్యలు తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగాన్నీ ఏర్పాటు చేశారు. 2019 ఎన్నికల సమయంలో లోకేష్ ప్రజలకు అందుబాటులో ఉండరని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారానికి ఇది చెప్పు దెబ్బే!

## మంగళగిరి ప్రజల కోసం.. లోకేష్ 'ప్రజాదర్బార్' 4

# త్వరలో నూతన ఐటీ పాలసీ



6

ఐటీరంగంలో సమూల మార్పులకు మంత్రి లోకేష్ శ్రీకారం చుట్టారు. శనివారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం -త్వరలో నూతన ఐటీ పాలసీ తేనున్నట్టు వెల్లడించారు. కొత్తగా రానున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలను ఎటువంటి ప్రోత్సాహకాలివ్వాలి, ఉన్న ఐటీ కంపెనీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలు తదితర అంశాలను మంత్రి సమీక్షించారు.

## పారని పాచికలతో జగన్‌లో తీవ్ర నిస్పృహ

- ఇటీవలి ఎన్నికల్లో ప్రజల తీర్పును అవమానించిన మాజీ ముఖ్యమంత్రి
- ఓటమి కారణాలు తెలుసుకోకుండా కూటమి విజయాన్ని శకుని పాచికలుగా వర్ణించిన జగన్ రెడ్డి



8



విత్తనాలు, ఎరువుల

## కొరత రాకూడదు

అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి

ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి అచ్చెన్న ఆదేశం

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా చూడాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయశాఖ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రైతులకు సరిపడా స్థాయిలో విత్తనాలు, ఎరువులు ముందుగానే సేకరించి, అందుబాటులో ఉంచాలన్నారు. 6